



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 341 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ మంగళవారంం 13 ఆగస్టు 2024 పేజీలు : 12 వెల : 2/-


## కార్చిచ్చు బారిన ఏథెన్స్ నగరం!



**ఏథెన్స్ :** గ్రీస్ దేశ రాజధాని ఏథెన్స్ నగరాన్ని కార్చిచ్చు చుట్టుముడుతోంది. భారీ స్థాయిలో మంటలు ఏథెన్స్ నగరాన్ని సమీపిస్తున్నాయి. దీంతో ఏథెన్స్.లోని ప్రజలను ఇతర ప్రాంతాలకు తరలిస్తు న్నారు. దాదాపు 5 వందల మంది అగ్నిమాపక సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నప్పటికీ అగ్నికీలలు అదుపులోకి రావడం **మిగతా 2లో..**

## శవాల జాతర చూడలేకే దేశం వదిలేశా



**ఢాకా :** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్న షేక్ హసీనా తాజాగా బంగ్లా దేశ మీడియను ఉద్దేశించి సంచలన లేఖ రాశారు. శవాల జాతర చూడలేకే రాజీనామా చేశా. దేశాన్ని వదిలేశా అని హసీనా ఆ లేఖలో స్పష్టం చేశారు. అసలు తాను ఎందుకు రాజీనామా చేయాల్సి వచ్చింది.? ఈ ఏడాది మే నుంచి దేశంలో జరుగుతున్నదేంటి? అనే **మిగతా 2లో..**

## తెర పైకి హిందూ రాష్ట్ర డిమాండ్ ?



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్**

దేశంలో హిందూ రాష్ట్ర డిమాండ్ మరోసారి పురుడు పోసుకుంటోంది. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం ట్యాగ్ భారత్ కి ఉంది. దాంతో పాటు అతి పెద్ద హిందూ దేశంగానూ భారత్‌కి గుర్తింపు ఉంది. మొత్తం 143 కోట్ల మంది భారతీయులలో వంద కోట్ల దాకా హిందువులు ఉన్న దేశంగా ఉంది. ఇక భారత్ తరువాత నేపాల్ హిందూ దేశంగా **మిగతా 2లో..**



## ఒకవైపు పాలన పరవళ్ళు!

### మరోవైపు ప్రతీకార డిమాండ్లు!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం కూటమి ప్రభు త్వం కొలువుదీరి రెండు నెలలు అయ్యింది. ఈ రెండు నెలలుగా రాష్ట్రం ప్రశాంతంగా ఉంది. ప్రజలకు రాష్ట్ర అభివృద్ధితో పాటుగా సంక్షేమం కూడా పట్టాలెక్కిందన్న భావన కలిగింది. జగన్ ఐదేళ్ల పాలనలో భష్టుపట్టిపోయిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు చంద్రబాబు **మిగతా 2లో..**

### పాత మద్యం బ్రాండ్లు సిద్ధం




2

### ప్లాన్–బీ ని రెడీ చేస్తున్నారా

## పవన్ కళ్యాణ్ ?

**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :**



జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చారు. ఆయనతో పాటు అభిమానులు కోరుకునే ముఖ్యమంత్రి పీఠానికి కదు సమీపానికి వచ్చారు. పవన్ ని ఉప ముఖ్యమంత్రిగా చూస్తున్న అభిమాన జనం ఆయన సీఎం పోస్టుకు అడుగు దూరంలో ఉన్నారు అని అంటున్నారు. నిజనే ఉప తీసేస్తే ఉండేది ముఖ్యమంత్రే. ఈ రెండింటికీ మధ్య రెండు అక్షరాలే తేడా. కానీ ఆ అడుగు దూరంలోనే యోజనాల రాజకీయ ప్రయాణం కూడా ఉంది. జనసేనకు ఈసారి 21కి 21 సీట్లూ దక్కాయి. అసెంబ్లీలో అధికారం దక్కాలీ అంటే సింపుల్ మెజారిటీ మ్యాజిక్ ఫిగర్ గా ఉన్నది 88 సీట్లు అంటే పవన్ సీఎం పదవికి ఎంత దూరం లో ఉన్నారు అంటే అది అంకెల సాక్షిగా చూస్తే 67 సీట్లు అని చెప్పాలి. అంటే ఇప్పుడు దక్కించుకున్న సీట్లకు మరో మూడింతలకు పైగా సీట్లు కలపాలి అన్న మాట. రాజకీయం అంతా లెక్కలతోనే ఆధారపడి ఉంటుంది. అక్కడ అడుగులు అంటే అర్థాలు వేరుగా ఉంటాయి. సో పవన్ కళ్యాణ్ ప్రస్తుతం అయితే ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన ఈ హెూదాలో ప్రభుత్వాన్ని కదిలించగలుగుతున్నారా అంటే పరిమితంగానే అని **మిగతా 2లో..**

### ఏపీలో త్వరలో విద్యుత్

## ఛార్జీల తగ్గింపు ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఏపీలో విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఇవాళ గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో విద్యుత్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలకు త్వరలో పరిష్కారం చూపడంతో పాటు వినియోగదారులు చెల్లించే ఛార్జీలను తగ్గించేందుకు ప్లాన్ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో విద్యుత్ రంగం కూడా తీవ్ర ఇబ్బందులపాలైందని, దాన్ని తిరిగి గాడిన పెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో గత వైసీపీ పాలనలో కొత్తగా విద్యుత్ ఉత్పత్తి జరగకపోవడం వల్ల ఛార్జీలు భారీగా పెంచాల్సి వచ్చిందన్నారు. కానీ కూటమి ప్రభుత్వంలో విద్యుత్ ఉత్పత్తి పెంచేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. దీని వల్ల విద్యుత్ ఛార్జీలు **మిగతా 2లో..**

### భారీ ఎత్తున

## పీసీసీ చీఫ్‌ల మార్పు !




**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** దేశంలో దాదాపుగా ఎనిమిది నుంచి పది రాష్ట్రాలలో ప్రస్తుతం ఉన్న పీసీసీ చీఫ్‌లను మార్చాలని కాంగ్రెస్ అధినాయకత్వం ఆలోచిస్తోంది. దీని కోసం ఈ నెల 13న ఢిల్లీలో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ అత్యున్నత స్థాయి పార్టీ సమావేశానికి దేశంలోని అన్ని రాష్ట్రాల పీసీసీ చీఫ్ లతో పాటు ఆయా రాష్ట్రాల ఇంచార్జిలు ఏఐసీసీ జనరల్ సెక్రటరీస్, సెక్రటరీస్ ఇతర ఉన్నత స్థాయి పార్టీ నేతలు హాజరవుతారు అని **మిగతా 2లో..**

## ఐప్యాక్ వైపే జగన్ మొగ్గు !



I-PAC INDIAN POLITICAL ACTION COMMITTEE

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి తన సొంత పార్టీ నేతల కంటే ఐప్యాక్ నివేదికలపైనే ఎక్కువ నమ్మకం ఉండేదన్న విషయం తెలిసిందే. 2019 ఎన్నికలలో తన పార్టీ ఘన విజయం సాధించి తాను ముఖ్యమంత్రిగా అధికార పగ్గాలు చేపట్టడానికి ఐప్యాక్ వ్యూహాలే కారణమన్నది ఆయన నమ్మకం. అదే నమ్మకంతో జగన్ ఐప్యాక్ నివేదికలే నమ్ముకుని జగన్ 2024 ఎన్నికలకు వెళ్లారు. అయితే ఈ సారి మాత్రం ఐప్యాక్ వ్యూహాలు జగన్ కు రిత్ర కనీవినీ ఎరుగని పరాజయాన్ని మిగిల్చాయి. 2019 ఎన్నికల విజయం తరువాత 2019 ఎన్నికలలో పార్టీ కోసం పని చేయడానికి **మిగతా 2లో..**

## ముగిసిన సీఎం రేవంత్ యూఎస్ ట్రిప్



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను సీఎం అయ్యాక చేపట్టిన రెండో విదేశీ ప్రయాణంలో ఒక అంకం పూర్తైంది. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ముగిసినంతనే విదేశీ పర్యటన పెట్టుకున్న ఆయన.. తొలుత అమెరికాకు వెళ్లటం తెలిసిందే. ప్రతి నిత్యం బిజీగా ఉంటూ.. పలువురు ప్రముఖులతో భేటీ కావటం.. తెలంగాణకు తీపికబుర్లు వరుస పెట్టి చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ తన విదేశీ పర్యటనలో అమెరికా ట్రిప్ ను పూర్తి చేశారు. ప్రస్తుతం ఆయన దక్షిణ కొరియా (సౌత్ కొరియా)కు బయలుదేరారు. సీఎం హెూదాలో రేవంత్ తొలి విదేశీ పర్యటనగా దావోస్ నిలిచింది. ఆయన అక్కడ తన ముద్రను పెద్దగా వేయలేకపోయారన్న భావన వ్యక్తమైంది. ఆ లోటు తాజా అమెరికా ట్రిప్ తో తీరిందన్న మాట వినిపిస్తోంది. రాష్ట్రానికి పెట్టుబడులు.. ఉద్యోగ అవకాశాలే లక్ష్యంగా చేపట్టిన ఫారిన్ టూర్ సక్సెస్ ఫుల్ గా సాగినట్లుగా చెబుతున్నారు. ఆగస్టు మూన అమెరికాకు సీఎం రేవంత్ వెళ్లగా.. **మిగతా 2లో..**

## వెంకయ్య వ్యాఖ్యల చంద్రబాబు పాటిస్తారా?

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఉపరాష్ట్రపతిగా పదవీ విరమణ చేశాక వెంకయ్య నాయుడు క్రియాశీలక రాజకీయాలకు దూరమయ్యారు. ప్రస్తుతం ఆయన తన చిన్ననాటి స్నేహితులను కలుస్తూ వస్తున్నారు. అలాగే తమ కుటుంబం ఏర్పాటు చేసిన స్వర్ణభారతి ట్రస్టు సేవలపై దృష్టి సారించారు. అలాగే వివిధ పాఠశాలలు, కళాశాలల వార్షికోత్సవాలకు హాజరవుతూ విద్యార్థులకు వివిధ అంశాలపై విలువైన సూచనలు చేస్తున్నారు. తాజాగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా ఉచిత పథకాలపై చర్చ జరుగుతున్న వేళ ఆయన వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి. ప్రజలకు వైద్యం, చదువు ఉచితంగా అందిస్తే సరిపోతుందని వెంకయ్య నాయుడు తెలిపారు. మిగతావి ఉచితంగా ఇవ్వాల్సిన అవసరం **మిగతా 2లో..**



### చిన్నమ్మా..

## పనిలేని పనులు..!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

పులిని చూసినక్క వాతలు పెట్టుకున్నట్టుగా ఉంది.. రాష్ట్రంలో బీజేపీ పరిస్థితి. టీడీపీ, జనసేనలు ప్రజల సమస్యలు వింటూ.. వారి నుంచి వినతులు తీసుకుంటున్నాయి. టీడీపీ ప్రజా దర్బార్ పేరుతోను, జనసేన జన వాణి పేరుతోనూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. దీనికి పుంఖాను పుంఖాలుగా ప్రజలు తమ వినతులు సమర్పిస్తున్నారు. పెద్ద ఎత్తున క్యూలు కూడా కడుతున్నారు. అయితే.. దీనిని చూసి బీజేపీ కూడా ఇప్పుడు సారథి పేరుతో ఈ నెల 15 నుంచి ప్రజల నుంచి వినతులు తీసుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీనిని పెద్ద గొప్పగా కూడా ప్రచారం చేసుకుంటోంది. కానీ, అసలు విషయం ఏంటంటే.. ఇన్నాళ్లలో బీజేపీ నాయకులకు ప్రజల సమస్యలు తెలియవా? అనేది. పైగా.. ప్రజల సమస్యలు తెలుసుకుని ఏం చేస్తారు?అంటే.. మళ్లీ రాష్ట్ర సర్కారుకే **మిగతా 2లో..**

### కొడాలి నానికి ఉచ్చు

## బిగుస్తున్నట్లేనా?



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్**

ఏపీలో వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ఆ పార్టీ నేతలు విపరీతంగా రెచ్చిపోయారని.. తప్పు మీద తప్పులు చేశారని.. వారి ఇష్టారాజ్యంగా నడుచుకున్నారని కూటమి నేతలు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. దీంతో... ఇప్పుడు కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత పోలీసులు సదరు వైసీపీ నేతలకు చుక్కలు చూపిస్తున్నారనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొడాలి నానికి ఉచ్చు బిగుస్తుందని అంటున్నారు! అవును... గుడివాడ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొడాలి నానికి కూటమి ప్రభుత్వంలో ఉచ్చు బిగుస్తుందనే కామెంట్లు వినిపిస్తున్నాయి. అప్పట్లో కేసినో నిర్వహించారని, ప్రత్యర్థులపై దాడులు చేయించారనే విమర్శలు బలంగా వినిపించిన సంగతి తెలిసిందే. వీటిపై అప్పట్లో పలు కేసులు నమోదైనా **మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

## కార్చిచ్చు బారిన ఏథెన్స్ నగరం!

లేదు. అగ్నిని నివారించడానికి మొత్తం 152 అగ్నిమాపక యంత్రాలను ఉపయోగిస్తున్నారు. 29 నీళ్ళు చిమ్మే విమానాలకు కూడా ఉపయోగిస్తున్నారు. ఏథెన్స్.తోపాటు దగ్గరలోనే వుండే మారథాన్ ప్రాంతంలో నివసించేవారిని కూడా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. అగ్నికీలల కారణంగా ఇద్దరు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా గాయపడినట్టు తెలుస్తోంది. అలాగే అగ్నికీలల కారణంగా వెలువడుతున్న పొగ కారణంగా అస్వస్థతకు గురైన చాలామంది ఆస్పత్రులలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఏథెన్స్ నగరంలో పూర్తి స్థాయిలో పొగ కమ్మేసి వుంది. 2018 సంవత్సరంలో కూడా గ్రీస్ దేశంలో ఒక కార్చిచ్చు పుట్టింది. ఆ కార్చిచ్చు వల్ల సముద్ర తీరంలో వున్న అందమైన నగరం మాటి మొత్తం బూడిద అయిపోయింది. అప్పట్లో మాటి నగరంలో అగ్ని కీలల కారణంగా వంద మందికి పైగా మరణించారు.

## శవాల జాతర చూడలేకే దేశం వదిలేశా

విషయాలను చాలా నర్మగర్భంగా హసీనా వివరించారు. అంతేకాదు.. త్వరలోనే పరిస్థితి సర్దుమణుగుతుందని... తాను దేశానికి తిరిగి వస్తానని ఆమె ప్రజలకు తెలిపారు.

ఆరోపణలు ఇవీ : అమెరికాకు తలవంచి ఉంటే.. తన పరిస్థితి మరో విధంగా ఉండేదని హసీనా తన లేఖలో పేర్కొన్నారు. ప్రధానంగా బంగ్లాదేశ్‌లో వైమానిక స్థావరం ఏర్పాటు చేసుకునేందుకు అమెరికా తనను కోరిందని, అయితే తాను ఆ వ్యవహారం వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని గ్రహించి అడ్డుకున్నానని.. ఇదే తనకు , తన దేశానికి కూడా శాపమైందని హసీనా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అల్లర్లు, తిరుగుబాటు వెనుక అగ్రరాజ్యం హస్తం ఉందని ఆమె ఆరోపించారు. శవాల జాతర రూడాలని నేను కోరుకోలేదు. వారు(బీఎన్‌పీ-బంగ్లా నేషనలిస్టు పార్టీ) విద్యార్థుల శవాలపై అధికారాన్ని హస్తగతం చేసుకోవాలనుకొన్నారు. దానిని అంగీకరించలేదు. అందుకే పదవికి రాజీనామా చేశా. ఒకవేళ నేను అమెరికాకు బంగాళాఖాతంలో పట్టు కల్పిస్తే పదవిలో కొనసాగేదాన్ని అని తన లేఖలో హసీనా స్పష్టం చేశారు. అమెరికా సహా ఇతర దేశాల వలలో పడొద్దని ఆమె బంగ్లా పౌరులకు పిలుపునిచ్చారు. త్వరలోనే తాను తిరిగి బంగ్లా దేశ్‌లో అడుగు పెడతానన్నారు.

## తెర పైకి హిందూ రాష్ట్ర డిమాండ్ ?

ఉండేది. కానీ అక్కడ వామపక్ష ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి సెక్యూలర్ బాట పట్టించాయి. తిరిగి హిందూ దేశంగా నేపాల్ ని గుర్తించాలని డిమాండ్ ఉంది. ఇక పోతే భారత్ పొరుగు దేశాలలో హిందువులకు ఎలాంటి రక్షణ లేదు అన్నది పాకిస్తాన్,ఆఫ్ఘనిస్తాన్ లో జరిగే నర మేధాలు రుజువు చేశాయి. బంగ్లాదేశ్ లో హిందువులు ఈ మధ్య దాకా ప్రశాంతంగానే ఉన్నారు. పైగా ఒక ముస్లిం దేశంలో అత్యధిక శాతం అంటే 12 శాతం హిందువుల జనాభా ఉన్నది బంగ్లాదేశ్ లోనే. అయితే షేక్ హసీనా రాజీనామాతో బంగ్లాదేశ్ లో హిందువులు నరకం చూస్తున్నారు. విద్యార్థులు రిజర్వేషన్ల కోసం లేవనెత్తిన ఉద్యమాన్ని మత చాందసవాదులు హైజాక్ చేసి హిందువుల మీద పడ్డారు. వారి మాన ధన ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. దాంతో ఎక్కడ చూసినా దారుణమైన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో నుంచి చూసినపుడు హిందువులు అక్కడ బిక్కుబిక్కుమంటున్నారు. దాంతో వారంతా ధైర్యం కూడదీసుకుని ఈ నెల 9న బంగ్లా వీధుల్లోకి వచ్చారు. లక్షలాది మంది హిందువులతో అతి పెద్ద ర్యాలీ నిర్వహించారు. సుప్రీంకోర్టుతో పాటు అన్ని ప్రభుత్వ భవనాలను హిందూ జనాలు దిగ్బంధనం చేశారు. తమను తామే రక్షించుకుంటామని అంటున్నారు. ఒక విధంగా బంగ్లాలో హిందువులు తెగువ చూపించారు. ఈ నేపథ్యంలో సెక్యులర్ దేశంగా ఉన్న భారత్ లో హిందువులు ఈ రోజుకు బాగానే ఉన్నా రానున్న దశాబ్దాలలో పరిస్థితి ఏమిటి అన్న చర్చ అయితే సాగుతోంది. ఎక్కడైతే హిందువులు మైనారిటీలుగా మారుతారో అక్కడ వారు నరకం చూస్తారని పొరుగు దేశాలు నేర్పిన గుణపాఠం అని భారదేశంలోని హిందూత్వ వాదులు అంటున్నారు. అత్యధిక శాతం హిందువులు ఉన్న ఏకైక దేశంగా భారత్ ఉన్నపుడు హిందూ దేశంగా ప్రకటించి హిందువులను పరిరక్షించుకునే చర్యలు ఇప్పటి నుంచే ఎందుకు చేపట్టకూడదు అని హిందూ సంస్థల నుంచి మెల్లగా డిమాండ్ బయల్దేరింది. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది. ఆ పార్టీ నినాదం హిందూత్వనే. కానీ మూడవసారి సొంత మెజారిటీతో బీజేపీ అధికారంలోకి రాలేదు. జేడీయూ టీడీపీ మద్దతుతో అధికారం చలాయిస్తోంది. గత రెండు సార్లూ పూర్తి మెజారిటీ ఉండడంతో తాను అనుకున్న కొన్ని పనులను చేయగలిగింది. ఈసారి 400 ఎంపీ సీట్లు అన్న టార్గెట్ తో బరిలోకి దిగినా కూడా చివరికి దక్కింది 240 సీట్లు మాత్రమే. దీంతో బీజేపీ ఈ అయిదేళ్ళూ అధికారాన్ని కాపాడుకోవడం మీదనే దృష్టి పెట్టాలి తప్ప హిందూత్వ అంటూ సున్నిత అంశాల మీదకు వెళ్ళకూడదని అంటున్నారు. మరో వైపు చూస్తే సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అని బీజేపీ ఎంత నినదించినా ఓట్లూ సీట్లు ఏ మాత్రం పెరగడం లేదని పైగా విపక్షాలు బలపడుతున్నాయని అంటున్నారు.

## ఒకవైపు పాలన పరవళ్ళు !

సీరియర్‌గా దృష్టి సారించారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి ఉన్నప్పటికీ.. సామాజిక పెన్షన్లను పెంచి చెప్పిన విధంగా ఒకటో తేదీకల్లా అందజేయడం ద్వారా చంద్రబాబు అందర్నీ ఆశ్చర్య పరిచారు. అంతే కాకుండా ఈ నెల 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 100 అన్నా క్యాంటీన్లను ప్రారంభించనున్నారు. అలాగే ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని కూడా అమలు చేయడానికి కసరత్తు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి విధి విధానాల ఖరారులో ఆయన నిమగ్నమై ఉన్నారు. చెప్పిన విధంగా ఒక్కో హామీనీ అమలు చేస్తూనే, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడలో పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. అదే సమయంలో రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే దిశగానూ వేగంగా ముందుకు దూసుకువెడుతున్నారు. మొత్తంగా ఈ రెండు నెలల్లోనే రాష్ట్రం పురోగమిస్తోందన్న నమ్మకాన్ని చంద్రబాబు పాలన ప్రజలలో కలిగించింది. రాష్ట్రంలో శాంతి భద్రతలు అధ్వానం, రాష్ట్రపతి పాలన విధించాలి అంటూ జగన్ ఎంత గొంతు చించుకున్నా జనం పట్టించుకోవడం లేదు. బాబు సమర్థ నాయకత్వంపై వారు విశ్వాసంతో ఉన్నారు. అయితే అనూహ్యంగా చంద్రబాబు ప్రభుత్వంపై తెలుగుదేశం క్యాడర్ నుంచే విపరీతమైన ఒత్తిడి వస్తోంది. వాస్తవాలను అర్థం చేసుకోకుండా, ఓ రకమైన ఎమోషన్ లో తెలుగుదేశం కార్యకర్తలు జగన్ హయాంలో అక్రమార్కులందరికీ తక్షణం శిక్షలు పడిపోవాలని కోరుకుంటున్నారు. అంతే కాకుండా ఆ దిశగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అడుగులు వేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత ఐదేళ్ల జగన్ హయాంలో తెలుగుదేశం కేడర్ నరకం చూసింది. వేధింపులకు, దౌర్జన్యాలకూ గురైంది. ఐదేళ్ల పాటు హింసను, దౌర్జన్యాలనూ భరించి తెలుగుదేశం క్యాడర్ గట్టిగా నిలబడింది. అందులో సందేహం లేదు. జగన్ హయంలో తమపై జరిగిన దాడులు, దౌర్జన్యాలకు పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత తగు విధంగా న్యాయం చేస్తుందనీ, అధికారాన్ని అడ్డం పెట్టుకుని చెలరేగిపోయిన శక్తులను తగు విధంగా శిక్షిస్తుందని వారు సహజంగానే భావించారు. అది జరుగుతుంది కూడా. అయితే క్యాడర్ కోరుకుంటున్నట్లు ప్రతీకార చర్యలు ఉండవు. చేసిన తప్పులకు చట్ట ప్రకారం శిక్ష పడుతుంది. అందుకు సమయం పడుతుంది. ఆ విషయాన్ని క్యాడర్ అర్థం చేసుకోవడం లేదు. తక్షణ చర్యలు ఉండాలని కోరుకుంటున్నారు. ఒక విధంగా చెప్పాలంటే ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటున్నారు. తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చి రెండు నెలల అయిన తరువాత కూడా వైసీపీ హయాంలో దౌర్జన్యాలకు పాల్పడిన వారి ఇంకా ఎలంటి శిక్షలూ లేకుండా స్వేచ్ఛగా ఎందుకు ఉండగలు గుతున్నారు? అంటూ ప్రభుత్వంపై తెలుగుదేశం క్యాడర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నది. అయితే తెలుగుదేశం క్యాడర్ ఒక విషయం అర్థం చేసుకోవాలి. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలు మాత్రమే అయ్యింది. గత ఐదేళ్ల జగన్ అస్తవ్యస్థ, అరాచక పాలనలో వ్యవస్థలన్నీ పై నుంచి కింది దాకా భ్రష్టుపట్టిపోయాయి. ఆ వ్యవస్థలను ప్రక్షాళన చేయడానికే కొంత సమయం పడుతుంది. ప్రస్తుతం ఆ పని జరుగుతోంది. జగన్ దోపిడీ, దౌర్జన్య పాలనకు వ్యతిరేకంగా తెలుగుదేశం కూటమికి అఖండ విజయాన్ని అందించారు. అంత మాత్రాన కూటమి సర్కార్ అధకారంలోకి రాగానే ప్రత్యర్థులపై పంజా విసరడానికి లైసెన్స్ ఇచ్చేసినట్లు కాదు. ప్రభుత్వం అదే పని చేస్తే జనం కూడా మెచ్చరు. ఇక్కడ తెలుగుదేశం శ్రేణులు మరో విషయం కూడా గుర్తుంచుకోవాలి. జగన్ హయాంలో పార్టీ నాయకత్వం కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంది. వేధింపులకు గురైంది. పార్టీ అధినేత చంద్రబాబును జగన్ సర్కార్ అక్రమంగా అరెస్టు చేసి 50 రోజులకు పైగా జైలులో నిర్బంధించింది. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను అనేక విధాలుగా వేధింపులకు గురి చేసింది. చివరకు ఆయన తల్లి భువనేశ్వరిని సైతం అనుచిత వ్యాఖ్యలతో అవమానించింది. మొత్తం చంద్రబాబు కుటుంబం అంతా రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి కల్పించింది. వారి ఆర్థిక మూలాలను దెబ్బతీయాని చూసింది. ఇంకా పలువురు తెలుగుదేశం నేతలను జైలుకు పంపి చిత్రహింసలకు గురి చేసింది. వాస్తవానికి తెలుగుదేశం నాయకత్వం గత ఐదేళ్లూ ఎటికి ఎదురీది పార్టీని కాపాడుకుంది. అవమానాలను భరించింది. దూషణలకు గురైంది. జైలుకు వెళ్లింది. జగన్ హయాంలో పార్టీ కార్యకర్తలపై అధికార పార్టీ దాడులు, దౌర్జన్యాలు జరిగిన ప్రతి సందర్భంలోనూ పార్టీ అండగా నిలిచింది. అవసరమైన న్యా సహాయం అందించింది. ప్రతిపక్షంగా దేశంలో ఏ పార్టీ ఎదుర్కోనన్ని ఇబ్బందులకు జగన్ హయాంలో తెలుగుదేశం ఎదుర్కొంది. అవేవీ అంత తేలిగ్గా మరచిపోయేవి కావు. వాటన్నిటినీ అధిగమించి పార్టీకి ఘన విజయాన్ని తీసుకువచ్చారు. జగన్ పార్టీని 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితం చేశారు. జగన్ ను ఓడించడమెలాగో తెలిసిన నాయకత్వానికి జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతకవలు, అక్రమాలు, అన్యాయాలకు పాల్పడిన వారిని చట్ట ప్రకారం ఎలా శిక్షించాలో కూడా తెలుసు. అయితే అందుకు కొంత సమయం పడుతుంది. అంత వరకూ క్యాడర్ సంయమనం పాటించాల్సి ఉంది. జగన్ హయాంలో పార్టీ నాయకత్వం, క్యాడరే కాదు, ప్రజలూ దోపిడీ, దౌర్జన్యాలకు గురయ్యారు. వారు జగన్ అరాచక పాలనలో హద్దులు మీరిన వారిపై చర్యలు తీసుకోవడానికి చంద్రబాబు సర్కార్ కు సమయం ఇచ్చేందుకు రెడీగా ఉన్నారు. పార్టీ క్యాడర్ కూడా ఆ సమయం ఇవ్వాలి. అందుకు భిన్నంగా వ్యవహరించడం సమంజసం కాదు.

## పవన్ కళ్యాణ్ ?

అంటున్నారు. ఉప ముఖ్యమంత్రి అయినా పూర్తి అధికారాలు ముఖ్యమంత్రి వద్దనే ఉంటాయి. రాజ్యాంగం ప్రకారం ఆయన మంత్రిగానే ఉంటారు. సో పవన్ అభిమానుల అంచనాలు నిజం కావాలీ అంటే 2029 నాటికి జనసేన బాగా విస్తరించాలి. ఇపుడు ఉన్న 21 సీట్లతో పాటు మిగిలిన 154 అసెంబ్లీ సెగ్మెంట్లలో కూడా బలం పెంచుకోవాలి. రాజకీయాల్లో ఎపుడూ ఒకేలా రోజులు ఉండవు. అక్కడ నమ్మకాల కంటే వ్యూహాలనే అంతా ముందు పెట్టుకుని సాగుతారు. అవకాశం ఎవరిది అయితే వారిదే పై చేయి. ఆ అవకాశం దక్కాలీ అంటే దానికి శోధించి సాధించాల్సిందే. జనసేన ఇపుడు ఆ విధంగా ఆలోచిస్తోందా అంటే అవును అనే అంటున్నారు. అధికారం చేపట్టిన తరువాత జనసేన చేసిన పని ఏంటి అంటే పార్టీని పటిష్టంపరచుకోవడం. ఎక్కడికక్కడ సభ్యత్వ నమోదుని జనసేన చేపట్టింది. ఒక వైపు క్యాడర్ హుషార్ గా ఉంది. లీడర్లు ఊపు మీద ఉన్నారు. దాంతో బాగానే సభ్యత్వం జరిగింది. అన్ని చోట్లా సూపర్ రెస్పాన్స్ వచ్చింది. సభ్యత్వ నమోదు గడువుని కూడా పెంచుకుంటూ పోయారు అలా అనుకున్న టార్గెట్ కన్నా ఎక్కువే సాధించామని అంటున్నారు. ఏపీలో పది లక్షలకు పైగా జనసేన సభ్యత్వం నమోదు అయింది. ఇపుడు ఒక కొత్త పార్టీగా జనసేనకు ఈ నంబర్ చూస్తే బిగ్ ఫిగర్ అనే చెప్పాలి. దీని తరువాత ఎక్కడికక్కడ జిల్లా కమిటీలు మండల గ్రామ స్థాయి కమిటీలను వేస్తారని అంటున్నారు. అలా బూత్ లెవెల్ దాకా గ్రాస్ రూట్ ని పట్టుకుని జనసేన విస్తరించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు ఇక పవన్ పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా ఉన్నారు. దాంతో గ్రామ స్థాయిలో సర్పంచుకు అత్యధిక సంఖ్యలో జనసేనలోనే చేరుతున్నారు. గత మూడేళ్ళుగా నిధులు లేక ఎండిపోయిన వారికి ఇపుడు జనసేన అండగా ఉంది. అందుకే ఆ పార్టీలో చేరితేనే బెటర్ అని వారు తలపోస్తున్నారు. దీని తరువాత చూస్తే 2026లో లోకల్ బాడీస్ కి ఎన్నికలు జరుగుతాయి. అపుడు కూడా జనసేన తన బలాన్ని చూపించి ఎక్కువ సీట్లే తీసుకుంటుంది అని అంటున్నారు. ఇంకో వైపు చూస్తే జనసేన బలోపేతం కోసం ఒక పవర్ ఫుల్ మీడియా వాయిస్ గా ఉండాలని నాగబాబు ద్వారా కొత్త చానల్ పెట్టిస్తున్నారు అని అంటున్నారు.

## ఐప్యాక్ వైపే జగన్ మొగ్గు !

జగన్ ఐప్యాక్కు 350 కోట్ల రూపాయలు చెల్లించినట్లు చెబుతారు. అంటే 2024 ఎన్నికలలో ఐప్యాక్ కు జగన్ అంత కంటే ఎక్కువే చెల్లించి ఉంటారు. అసలు ఐప్యాక్ అనేది వైసీపీలో ఒక భాగంగా మారిపోయింది. ప్రభుత్వ పాలనా వ్యవహారాలలో నిండా తల దూర్చింది. ఐప్యాక్ తో ఒప్పందం ప్రకారం చెల్లించాల్సిన సొమ్ములకు జగన్ సంస్థకు కొన్ని కాంట్రాక్టులు ఇచ్చారనీ, అలా ఐప్యాక్ కు పార్టీ పరంగా చెల్లించాల్సిన సొమ్ములు ముట్టచెప్పారని పార్టీ వర్గాలు బాహాటంగానే చెప్పుకున్నాయి. అంతే కాకుండా పలువురు ఐప్యాక్ సభ్యులను వివిధ ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగులుగా అప్పాయింట్ మెంట్ పత్రాలు ఇచ్చి ప్రభుత్వ ఖజానా నుంచి వేతనాలు చెల్లించారని కూడా తెలిసింది. ఇక ఐపాక్య సభ్యులైతే వైసీపీ ఎమ్మెల్యేలను నీడలా ఫాలో అవుతూ వారేం చేయాలో నిర్దేశించేవారు. కొన్ని కొన్ని నియోజకవర్గాలలో అయితే ఐప్యాక్ సభ్యులే వైసీపీ అభ్యర్థులను ఎంపిక చేశారు. 2024 ఎన్నికల పోలింగ్ ముగిసిన తరువాత జగన్ ఐప్యాక్ కార్యాలయానికి వెళ్లి అక్కడ వారితో ఫొటోలు తీయించుకున్నారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతం కంటే అధిక స్థానాలను గెలుచుకోబోతున్నామని ప్రకటించారు కూడా. అయితే తీరా ఎన్నికలు వచ్చిన తరువాత గతంలో ఏ పార్టీ ఓడిపోనంత ఘోరంగా వైసీపీ పరాజయం పాలైంది. అసలు వైసీపీ ఎన్నికల ప్రచారమే వైనాట్ 175 అంటూ వైసీపీ నేతలే బిత్తరపోయే రేంజ్ లో సాగింది. పార్టీ క్యాడర్ కు, నేతలకు క్షేత్ర స్థాయి పరిస్థితులు ఏమిటి అన్నది అలోచించే సావకాశం ఇవ్వకుండా సాగిన ఆ ప్రచారం చేసిన నష్టమేమిటో పార్టీకి, పార్టీ నాయకత్వానికి ఫలితాల తరువాత కానీ తెలియలేదు.

## ముగిసిన సీఎం రేవంత్ యూఎస్ ట్రిప్

ఆయన వెంట భారీ టీం వెళ్లారు. ఈసారి పర్యటనలో కొన్ని రంగాలకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ.. ఆ రంగాలకు చెందిన ప్రముఖుల్ని.. కంపెనీలకు చెందిన ముఖ్యులతో భేటీ అయ్యారు. పలు ఒప్పందాలు చేసుకున్నారు. అమెరికాలో ఉన్న స్వల్ప వ్యవధిలోనే సీఎం రేవంత్ యాభైకు పైగా వ్యాపారవేత్తలతో భేటీ కావటంతో పాటు.. కీలక ఒప్పందాల విషయంలో పడిన ముందడుగు తెలంగాణకు మేలు చేస్తుందంటున్నారు. అంచనాలకు మించిన పెట్టుబడుల హామీలు ఒక ఎత్తు అయితే.. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎన్ని ఉద్యోగాలకు అవకాశం ఉందన్న అంశంలో రేవంత్ అండ్ కో సక్సెస్ అయ్యారంటున్నారు.

## వెంకయ్య వ్యాఖ్యల చంద్రబాబు పాటిస్తారా?

లేదని ఆయన తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజలకు ఉచితంగా పథకాలను ఇవ్వడానికి బదులు వారికి పనిలో శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వాలకు సూచించారు. తద్వారా ప్రజలకు వివిధ పనుల్లో ఉపాధి దొరుకుతుందన్నారు. వారి జీవితాలు కూడా బాగుపడతాయని చెప్పారు. అప్పుడే దేశం, రాష్ట్రాలు బాగుపడతాయని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం వైసీపీ.. కూటమి ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఇవ్వాల్సిందేనని వైసీపీ డిమాండ్ చేస్తోంది. ఈ నేపథ్యంలో ఉచిత పథకాలపై వెంకయ్య నాయుడు వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఉచిత పథకాలపైనే కాకుండా వివిధ అంశాలపైన వెంకయ్య నాయుడు తన అభిప్రాయాలను వెలిబుచ్చారు. పోలీసు స్టేషన్లు, రెవెన్యూ కార్యాలయాలపై పెత్తనం చేయడం కాకుండా అభివృద్ధిపై నేతలు దృష్టి సారించాలని ఆయన సూచించారు. ప్రజా జీవితంలో బూతులు మాట్లాడవద్దని కోరారు. బూతులు మాట్లాడేవారికి మొన్నటి ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి తీర్పు ఇచ్చారో చూశామన్నారు.

## ఛార్జీల తగ్గింపు ?

తగ్గుతాయన్నారు. ఇందుకోసం కొత్త విద్యుత్ ప్లాంట్లు, సోలార్ విద్యుత్, రైతులకు కుసుమ్ యోజన్ వంటి పథకాలను అమలు చేసేందుకు సిద్ధమవున్నట్లు విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవి వెల్లడించారు.

**కొడాలి నానికి చంద్రబాబు హెచ్చరిక!**

రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 6 నుంచి 7 శాతం పెరుగుతోందని, అందుకు తగినట్లుగా విద్యుత్ ఉత్పత్తి చేయగలిగితే ఛార్జీలను అదుపులోకి తీసుకురావచ్చని మంత్రి గొట్టిపాటి తెలిపారు. ఈ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తిరుపతిలో మంత్రి వెల్లడించారు. 24 గంటల పాటు నిరంతరాయంగా వినియోగదారులకు విద్యుత్ అందిస్తామని ఆయన తెలిపారు.. అలాగే రైతులకూ నాణ్యమైన విద్యుత్ అందిస్తామన్నారు. ఇందుకోసం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.

## పీసీసీ చీఫ్‌ల మార్పు !

అంటున్నారు. ఈసారి జరిగేది కాంగ్రెస్ మెగా మీటింగ్ అని అంటున్నారు. అనేక కీలక నిర్ణయాలు ఈ సమావేశంలో తీసుకుంటారు అని అంటున్నారు. మరికొద్ది నెలలలో దేశంలో జార?ండ్ మహారాష్ట్ర, జమ్మూ అండ్ కాశ్మీర్, హర్యానా వంటి రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. అలాగే వచ్చే ఏడాది చివరిలో బీహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. అలాగే మరి కొన్ని రాష్ట్రాలలో పీసీసీ చీఫ్ లను మార్చాల్సి ఉంది. ఒడిషా తెలంగాణా వంటి చోట్ల కొత్త నాయకత్వాన్ని తెస్తారు. దాంతో ఈసారి మీటింగ్ లో సంచలన నిర్ణయాలు ఉంటాయని అంటున్నారు. దేశంలో మరింతగా బలం పుంజుకోవాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అదే సమయంలో కాంగ్రెస్ ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో సాధించిన సీట్లూ ఓట్ల పైన సమీక్ష చేయడం వంటివి చేస్తారు అని అంటున్నారు. ఈ సమావేశాలలోనే కాంగ్రెస్ ఏ రాష్ట్రాలలో ఎవరితో పొత్తులు పెట్టుకోవాలి అన్నది కూడా నిర్ణయిస్తారు అని అంటున్నారు. ఇప్పటికే ఇండియా కూటమి పక్షాలతో కాంగ్రెస్ కి పొత్తులు ఉన్నాయి. అలా లేని రాష్ట్రాలలో కాంగ్రెస్ అనుసరించే విధానం ఏమిటి అన్నది చూడాలి. ఉదాహరణకు ఏపీ విషయం కూడా చర్చకు రావచ్చు అని అంటున్నారు. ఏపీలో రానున్న అయిదేళ్లలో బలోపేతం కావడం పైన కూడా చర్చ సాగే అవకాశం ఉంది. ఇక ఏపీ పీసీసీ చీఫ్ గా ఈ జనవరిలోనే షర్మిలను నియమించారు. ఆమె నాయకత్వంలో పార్టీ ఎన్నికలకు వెళ్ళింది. ఆశించిన స్థాయిలో అయితే ఫలితాలు రాలేదు. వైఎస్సార్ కార్డు కూడా పెద్దగా పని చేయలేదు అని అంటున్నారు. అయితే వైసీపీని ఓడించడానికి మాత్రం కాంగ్రెస్ ఈ ఎన్నికలు ఉపయోగించుకుంది అని మరో మాట ఉంది. ఏపీలో టీడీపీ కూటమి అధికారంలో ఉంది. వైసీపీ ప్రతిపక్షంలో ఉంది. ఈ కొత్త రాజకీయ సన్నివేశంలో కాంగ్రెస్ ఏ విధంగా ఏపీలో భూమిక పోషించాలి అన్నది కూడా ఈ సమావేశాలలో కీలకమైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది అని అంటున్నారు. ఇక చూస్తే ఏపీలో కాంగ్రెస్ సీనియర్ లీడర్లు ఉన్నారు. వారిని షర్మిల కలుపుకుని పోవడం లేదని అంటున్నారు. దాంతో ఆమె తనదైన పంథాలో పార్టీని నడుపుతున్నారు. అయితే సీనియర్లు ఏ విధంగా అసంతృప్తి వ్యక్తం చేసినా షర్మిలకే హై కమాండ్ ఓటు వేస్తుందని అంటున్నారు. ఆమె పీసీసీ చీఫ్ గా ఉండడం ద్వారానే వైఎస్సార్ లెగసీని తమ వైపు తిప్పుకోవచ్చు అని వైసీపీని బలహీనం చేయవచ్చు అని ఒక వ్యూహం ఉంది అంటున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ మెగా మీట్ మీద ఏపీ కాంగ్రెస్ నేతలతో పాటు రాజకీయ పక్షాలు కూడా ఆసక్తిగా చూస్తున్నారు. తెలంగాణా విషయం తీసుకుంటే కొత్త పీసీసీ చీఫ్ ని ఖరారు చేయడం ఖాయమని అంటున్నారు.

## పాత మద్యం బ్రాండ్లు సిద్ధం



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో కొత్త ఎక్సైజ్ పాలసీ పైన కసరత్తు జరుగుతోంది. పాత మద్యం బ్రాండ్లు అందుబాటులోకి రానున్నాయి. నూతన ఎక్సైజ్ విధానంలో ధరలు కూడా తగ్గించాలని నిర్ణయించింది. తక్కువ ధరలకే నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేసేలా చర్యలు తీసుకునేలా పాలసీని రూపొందిస్తుంది. మద్యం దుకాణాల సంఖ్యకూడా పెరిగే అవకాశముంది. ఈ నెలాఖరులోగా బ్రాండెండ్ మద్యం రాష్ట్రంలో అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్చలు చేస్తోంది.

**నూతన పాలసీ :** ఏపీలో కొత్త మద్యం పాలసీ సిద్ధం అవుతోంది. అక్టోబర్ 1 నుంచి నూతన మద్యం పాలసీ అమలు దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ పాలసీ తయారీ కోసం అన్ని అంశాలను సమగ్రంగా అధ్యయనం చేస్తోంది ఏపీ సర్కార్. దేశంలో ఇతర రాష్ట్రాల్లో మద్యం పాలసీలు ఏ విధంగా ఉన్నాయి.. ఆ పాలసీ వల్ల ఎదురయ్యే సమస్యలు ఏమిటి.. ప్రయోజనాలు ఏమిటి.. ఇలా అన్నింటిపైనా ఫోకస్ పెట్టింది. ఇకపై కొత్త ఎక్సైజ్ విధానంలో ప్రయివేటు వ్యక్తులకు ఆక్షన్ ద్వారా మద్యం దుకాణాలను కేటాయించనున్నారు.

**ప్రభుత్వం కసరత్తు :** గతంలో ఉన్న బ్రాండ్లను ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తున్న బ్రాండ్లను విక్రయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. అలాగే మద్యం విషయంలో అక్రమాలకు తావులేకుండా చేయాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశంగా ఉంది. రు. మద్యం దుకాణాల సంఖ్యకూడా పెరిగే అవకాశముంది. నాణ్యమైన బ్రాండ్లు... ఇక ఏపీ ప్రభుత్వం తెచ్చే నూతన ఎక్సైజ్ విధానంలో ధరలు కూడా తగ్గించాలని నిర్ణయించింది. తక్కువ ధరలకే నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేసేలా చర్యలు తీసుకునేలా పాలసీని రూపొందిస్తుంది.

**ధరల పైన చర్చలు :** బ్రాంది, విస్కీ, బీరుల్లో గతంలో ఉన్న బ్రాండ్లను ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తున్న బ్రాండ్లను విక్రయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. అన్ని నాణ్యమైన బ్రాండ్లను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటుంది. తక్కువ ధరకు మద్యం అమ్మకాలు చేయడంతో పాటు ఆదాయాన్ని పెంచుకునేలా కొత్త ఎక్సైజ్ పాలసీలో కసరత్తును ప్రభుత్వం చేస్తున్నట్లు తెలిసింది. గత అయిదేళ్ల కాలంలో అందుబాటులో లేకుండా పోయిన ప్రముఖ బ్రాండ్ల మద్యం ఏపీలో తిరిగి అందుబాటులోకి రానుంది.

## పనిలేని పనులు..!

విన్నవించి.. చంద్రబాబు ద్వారా ఆయా సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తామని కమల నాథులు చెబుతున్నారు. ఇంతోటి దానికి పెద్ద ఎత్తున హంగామా ఎందుకు? ఎలానూ టీడీపీ ఇదే పనిచేస్తోంది. కూటమి పార్టీ జనసేన కూడా ఇదే పని చేపట్టింది. మరి బీజేపీతో పనేంటి? అయినా.. బీజేపీ చేయాల్సిన పని వేరేగా ఉందని అంటున్నారు. రాష్ట్రంలో ప్రజల వ్యక్తిగత ఫిర్యాదులు తీసుకునేందుకు, వారి సమస్యలు వినేందుకు నేరుగా చంద్రబాబు రంగంలోకి దిగిన తర్వాత.. అసలు వేరే పార్టీలకు కూడా పనిలేదు. పోనీ.. కేంద్రంలో అధికార కూటమిలో ఉన్నా.. అధికారంలో అయితే.. ప్రత్యక్షంగా లేనందున జనసేన పట్టించుకుందంటే ఒక అర్థం ఉంది. పైగా ఇది ప్రాంతీయ పార్టీ. కానీ, జాతీయ పార్టీగా, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి బీజేపీ చేయాల్సింది కూడా.. ఈ కాపీ కార్యక్రమమే నా? అసలు ఇప్పుడు బీజేపీ చేయాల్సిన పని.. ప్రజల కోసం కాదు. రాష్ట్రం కోసం. కేంద్రం నుంచి తీసుకురావా ల్సిన నిధులపై రాష్ట్రం తరఫున వాయిస్ వినిపించాలి. విశాఖ స్టీల్ ప్లాంట్ వ్యవహారం తేల్చాలి. కడప ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించాలి. అదేసమయంలో వెనుకబడిన జిల్లాలకునిధులు తీసుకురావాలి. కేంద్రం నుంచి ఒనగూర్చాల్సిన ప్రయోజనాలు రాబట్టాలి. నీటి వివాదాలపై ప్రయత్నించాలి. వీటిని వదిలేసి.. ఏదో చేస్తున్నామంటే.. చేస్తున్నామన్నట్టుగా.. కంటితుడుపు కార్యక్రమాలు, కాపీ కొట్టే కార్యక్రమాలతో ప్రయోజనం ఏంటనేది పురందేశ్వరికి ఎదురవుతున్న ప్రశ్నలు.

## బిగుస్తున్నట్లేనా?

ముందుకు కదలలేదని, కొన్నింటిని మూసేశారని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆ కేసులనే పోలీసులు వెలికి తీస్తున్నారని తెలుస్తోంది. వాస్తవానికి కొడాలి నానిపై గతంలో టీడీపీ నేతల నుంచి విపరీతమైన ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావును కొడాలి అనుచరులు బెదిరించారనే ఆరోపణలూ ఉన్నాయి. ఇదే క్రమంలో... రంగా వర్ధంతిలో పాల్గొనకూడదంటూ వైసీపీ నేతలు పలుమార్లు బెదిరించినట్లు చెబుతారు. ఇదే క్రమంలో 2022 డిసెంబర్ 25న టీడీపీ ఆఫీసుపై దాడి చేసిన పరిస్థితి. ఈ ఘటనలో అప్పటి సీఐ.. వైసీపీ నేతలకు కొమ్ముకాశారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే పోలీసులు దీనికి సంబంధించిన వీడియో ఫుటేజ్ సేకరించినట్లు తెలుస్తోంది. నాడు ఈ దాడుల్లో.. కొడాలి నాని అనుచరులు, వైసీపీ నేతలు కలిపి సుమారు 22 మందిపై కేసులు నమోదయ్యాయి. ఇక్కడ ప్రధానంగా ఈ వ్యవహారంలో కొడాలి పాత్రను వెలికితీసే పనిలో ఉన్నారని అంటున్నారు. మరోవైపు గతంలో కే కన్వెన్షన్ క్యాసినో వ్యవహారంపై తెలుగుదేశం పార్టీ నిజనిర్ధారణ కమిటీ వేసిన సంగతి తెలిసిందే. అయితే నాడు గుడివాడ వచ్చిన నిజనిర్ధారణ కమిటీపైనా కొడాలి నాని అనుచరులు, వైసీపీ నేతలు దాడులకు పాల్పడ్డారనే విమర్శలు వినిపించాయి. అయినప్పటికీ పోలీసులు చర్యలు తీసుకోలేదని టీడీపీ నేతలు ఆరోపించారు. ఇందులో కూడా కొడాలి పాత్రను నిరూపించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని అంటున్నారు!

## ఎడిటర్ వాయిస్

# వర్గీకరణ సమస్య

గతంలో కొన్ని రాష్ట్రాలలో వర్గీకరణ సమస్య ముందుకొచ్చినప్పుడు సిపియం వర్గీకరణను సమర్థించింది. ఎస్సీల్లోనే వివిధ ఉపకులాల మధ్య విద్యా, ఉద్యోగాలలో కొట్టొచ్చినట్లు వ్యత్యాసాలు వున్నాయని అధ్యయన కమిటీలు స్పష్టమైన వివరాలు/ డేటాపై ఆధారపడి సమర్పించిన నివేదికల ఆధారంగా నిర్ధారించినప్పుడు సిపియం వర్గీకరణకు సానుకూలత ప్రకటించింది. పంజాబ్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు తమ రాష్ట్ర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని గతంలో ఎస్సీ తరగతిలో వర్గీకరణ చెయ్యడానికి నిర్ణయాలు తీసుకున్నాయి. ఒక్క తమిళనాడులో తప్ప, మిగిలిన అన్ని రాష్ట్రాల్లో కోర్టు తీర్పుల మూలంగా ఈ నిర్ణయాలు అమలులోకి రాలేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వర్గీకరణపై తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ వచ్చిన వాజ్యంపై వర్గీకరణ రాజ్యాంగబద్ధం కాదని సుప్రీం కోర్టు 2005లో తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాలు చేస్తూ వచ్చిన అనేక పిటిషన్లన్నింటిని కలిపి విచారించిన ఏడుగురు సభ్యుల ధర్మాసనం 2024 ఆగష్టు 1వ తేదీన తన తీర్పును వెలువరించింది. తీర్పులో వివాదాస్పదంగా మారిన కొన్ని ముఖ్యాంశాలను పరిశీలిద్దాం. రాజ్యాంగంలో 341 అధికరణం రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణ చేయడానికి అనుమతించదన్న వాదనను కోర్టు తిరస్కరించింది. ఎస్సీ, ఎస్టీ జాబితాలపై నిర్ణయించే హక్కు పార్లమెంటుదై నందున వర్గీకరణ అంశం కూడా పార్లమెంటు పరిధిలోనిదని, ఇందులో రాష్ట్రాల జోక్యానికి తావు లేదన్న వాదనను తిరస్కరిస్తూ, తమ పరిస్థితులను బట్టి రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవచ్చునని స్పష్టం చేసింది. వర్గీకరణ చేసే హక్కు పార్లమెంటుదా, రాష్ట్రాలదా అనే అంశంకన్నా, అసలు వర్గీకరణ చెయ్యడం అవసరమా లేదా అన్నది ముఖ్యం. ఈ అంశంపై స్పష్టత వస్తే ఎక్కడి నుండి ప్రారంభించడం బాగుంటుందన్న అంశం కేవలం సాంకేతిక, ఆచరణాత్మక సమస్య అవుతుంది. వర్గీకరణ చట్టబద్ధమా కాదా అన్న అంశాన్నే కాకుండా సమానత్వం సాధించడం అన్న కోణంలో కూడా వర్గీకరణ సమంజసమేనని కోర్టు అభిప్రాయపడింది. ఎస్సీ తరగతి అస్పృశ్యత 'అంటరానితనం' గురయ్యే కులాల బృందంగా ఏర్పడినందున అది ఒక 'ఏకఖండ' (హెూమోజీనియస్) బృందం, అందువలన దాన్ని విడదీయడం సమంజసం కాదన్న వాదనను కోర్టు తిరస్కరించింది. అస్పృశ్యతకు ఎస్సీ తరగతిలో ఉన్న ఉపకులాన్ని గురవుతున్నా వాటి మధ్య అన్ని విషయాలలో ఏకరూపత లేదు. సామాజిక, ఆర్థిక, విద్యా విషయాలలో వ్యత్యాసం వుందని, హెటిరోజీనియస్ బృందమని కోర్టు భావించింది. ఈ వ్యత్యాసాలను అధిగమించడానికి వర్గీకరణ సమంజసమేనని కోర్టు చెప్పింది. ఈ అంశంపై కోర్టు సరైన సమాచారం/ డేటా లేకుండానే నిర్ధారణ చేసిందని ఆక్షేపణలు వచ్చాయి. ఈ విమర్శలో పసలేదు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు నియమించిన అధ్యయన కమిషన్ల రిపోర్టులు అంతర్గతంగా ఎస్సీ ఉప కులాల మధ్య వున్న వ్యత్యాసాలను బహిర్గతం చేశాయి. 2011 జనరల్ సెన్సెస్‌లో ఎస్సీ ఉపకులాలపై ఉన్న సమాచారాన్ని పరిశీలించినా వ్యత్యాసాలపై నిర్ద్వంద్వమైన సమాచారం దొరుకుతుంది. కొంత మంది వ్యత్యాసాలున్నాయని అంగీకరిస్తూనే, ఎస్సీలలో వెనకబడిన ఉపకులాలు, ముందంజలో ఉన్న కులాలతో పోటీ పడగల స్థాయికి రావడానికి అవసరమైన ప్రత్యేక సదుపాయాలను అదనంగా కేంద్రం, రాష్ట్రాలు కల్పిస్తే సరిపోతుందని వర్గీకరణ అవసరం లేదని అంటున్నారు. ఈ సూచనలో అభ్యంతరం పెట్టాల్సిందేమీ లేదు కానీ ఇది వర్గీకరణకు ప్రత్యామ్నాయం కాదు. దానికి జత చేయాల్సింది మాత్రమే.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# యుద్ధ నేరస్తుడా వెనక్కిపో !

యుద్ధ నేరస్తుడా వెనక్కిపో! నినాదాలు అగ్ర రాజ్యంలో మిన్నంటుతున్నాయి. ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు పాలస్తీనాలో రక్తపుటేర్లు పారిస్తుండటంపై సర్వత్రా ఆగ్రహం పెల్లుబుకుతోంది. 'నాట్ ఇన్ మై నేమ్' అన్న సందేశంతో కూడిన ఎరుపు టీషర్టులు ధరించిన యూదు నిరసనకారులు 'జ్యూయిష్ వాయిస్ ఫర్ పీస్' పేరిట అమెరికాలోని కేపిటల్స్ హిల్ ఎదుట భారీ ఎత్తున సాగుతున్న ఆందోళన రక్తపిపాసి నెతన్యాహుకి చెంపపెట్టు లాంటిది. యూదులకు సొంత దేశం అంటూ ఇజ్రాయిల్ గాజాలో సాగిస్తున్న మారణకాండతో తమకు సంబంధం లేదని తేల్చిచెబుతున్నారు. ఇజ్రాయిలీలు చెల్లిస్తున్న పన్నులను వృథా చేయొద్దంటూ మండిపడుతున్నారు. పెప్పర్ స్ప్రే ప్రయోగించినా, అరెస్టులు చేసినా తగ్గేది లేదంటూ హెచ్చరిస్తున్నారు. అమెరికన్ కాంగ్రెస్‌లో గతంలో ఎన్నడూ లేనివిధంగా స్వతంత్ర సెనెటర్ బెర్నీ శాండర్స్‌సహా 50 మందికి పైగా డెమొక్రాట్ సెనెటర్లు నెతన్యాహు ప్రసంగాన్ని బహిష్కరించారు. పాలస్తీనా, అమెరికా మూలాలున్న మిచిగాన్‌కు చెందిన డెమొక్రటిక్ సెనెటర్ రషీదా త్లైబ్ హౌస్ ఛాంబర్‌లోనే 'యుద్ధ నేరస్తుడు' అంటూ ప్లకార్డు ప్రదర్శించారు. యుద్ధ లక్ష్యాలు సాధించే వరకూ యుద్ధం కొనసాగుతుందని ఇజ్రాయిల్ ప్రధాని హూంకరించారు. దాదాపు 40 వేల మందిని, అందులోనూ అత్యధికంగా చిన్నారులను, మహిళలను బలి తీసుకున్నాడు. దాదాపు 90 వేల మందిని తీవ్ర గాయాలపాలు చేశాడు. గాజాలో నివసిస్తున్న దాదాపు 23 లక్షల



మందిని నిర్వాసితులుగా మార్చేశాడు. అత్యంత పాశవికంగా పాఠశాలలు, ఆసుపత్రులు, శరణార్థి శిబిరాలపై దాడులకు ఒడిగడుతూ రోజుకు సగటున 250 మందిని పొట్టన పెట్టుకుంటు న్నారు. ప్రపంచ దేశాల నుంచి వస్తున్న సహాయాన్ని సైతం గత కొన్ని వారాలుగా సరిహద్దుల్లో నిలిపివేసి, చిన్నారులను సైతం ఆకలితో మాడ్చి చంపుతున్నాడు. ప్రాణాంతకమైన గాయాలతో, గుండె జబ్బులతో, ఆకలితో ఉన్న చిన్నారులకు మందులు, తగిన ఆహారం సైతం అందకుండా క్రూరంగా వ్యవహరిస్తున్నారు. ఈ దారుణ పరిస్థితుల్లో పలువురు చిన్నారులు పోలియోకు గురవుతున్నారు. ఈ నరమేధాన్ని ఇజ్రాయిలీలు సైతం ఈసడించుకుంటున్నారు. ఇంతమందిని పొట్టన పెట్టుకున్న నెతన్యాహూ యుద్ధ లక్ష్యాలుగా ప్రకటించిన వాటిలో దేనినైనా సాధించాడా? అంటే అదీ లేదు. హమాస్‌ను అంతం చేస్తానన్నాడు. అది అయ్యే పని కాదని సాక్షాత్తు ఇజ్రాయిల్ రక్షణ రంగ అధికార ప్రతినిధి డేనియల్ అఘారినే ఇటీవల స్వయంగా అంగీకరించాల్సి వచ్చింది. స్వతంత్ర పాలస్తీనా కాంక్ష, హమాస్ లక్ష్యాలపై ఆరాధనా భావం గాజాలోని అత్యధికుల్లో నేటికీ సజీవంగానే ఉంది. నేటికీ అక్కడి పాలన హమాస్ చేతుల్లోనే ఉంది. ఇక రెండో లక్ష్యమైన బందీలుగా ఉన్న 240 మందిని విడిపిస్తామని. నేటికీ అత్యధికులు హమాస్ చెరలోనే ఉన్నారు. ఇక మూడో లక్ష్యం హమాస్‌కు సహకరిస్తున్న వారి అంతు చూస్తామని. లెబనాన్ నుంచి హిజ్బుల్లా దాడులు నేటికీ కొనసాగుతుండటంతో ఇజ్రాయిల్ ఉత్తర సరిహద్దుల నుంచి దాదాపు 60 వేల మంది వలస పోయారు. నేటికీ దాడులు జరుగుతుండటంతో వారు అక్కడికి రాలేని పరిస్థితిలో ఉన్నారు. అంతర్జాతీయంగానూ ఇజ్రాయిల్, దానితో అంటకాగుతున్న అమెరికా రోజురోజుకూ ఏకాకిగా మారుతున్నాయి. ఐక్యరాజ్య సమితి, అంతర్జాతీయ న్యాయస్థానం, అంతర్జాతీయ నేర విచారణ న్యాయస్థానం (ఐసిసి) ఇజ్రాయిల్ తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని డిమాండ్ చేస్తున్నాయి. యుద్ధనేరస్తులుగా నెతన్యాహు, రక్షణమంత్రి గాలంట్‌లను, ముగ్గురు హమాస్ నాయకులను విచారించాలని ఐసిసితో ప్రాసిక్యూషన్ వాదనలు వినిపించింది. ఆగని ఘోరాలపై పశ్చిమ దేశాల వైఖరిలోనూ మార్పు కనిపిస్తోంది. నార్వే, ఐర్లాండ్, స్పెయిన్ పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించాలని నిర్ణయించాయి. ఇజ్రాయిల్‌కు ఆయుధ సరఫరా అనుమతించకూడదని బెల్జియం, స్పెయిన్ నిర్ణయించాయి. యుఎఇ, సౌదీ అరేబియా తదితర దేశాలతో సంబంధాలు పెట్టుకునేందుకు ఇజ్రాయిల్ చేసిన ఎత్తులు చిత్తయ్యాయి. 1967 సరిహద్దులతో తూర్పు జెరూసలేం రాజధానిగా స్వతంత్ర పాలస్తీనా ఏర్పడితేనే ఇజ్రాయిల్‌తో సంబంధాలు పెట్టుకుంటామని అరబ్ దేశాలు తేల్చిచెబుతున్నాయి. దక్షిణాఫ్రికా, మరికొన్ని వర్తమాన దేశాలు పాలస్తీనాకు న్యాయం చేయాలంటూ పోరాడుతున్నాయి. వాటితో ఇండియా కూడా గొంతు కలపాలి. నెతన్యాహు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని దురాక్రమణపూరిత దాడులను విరమించాలి.

# బహుమతులు ప్రదర్శిస్తున్న చిన్నారులు

## మధురకవి మల్లవరపు జాన్.. ఘనంగా జయంతి సభ



**ఒంగోలు, విశ్వంవాయిస్ :** తన పద్య కవితా శక్తితో ఎందరో విద్యార్థులను సాహితీవేత్తలుగా తీర్చిదిద్దిన మధురకవి మల్లవరపు జాన్ అని అపెక్స్ టెక్నో స్కూల్ కరస్పాండెంట్ కే .శివ కోటిరెడ్డి పేర్కొన్నారు. మధురకవి మల్లవరపు జాన్ జయంతిని పురస్కరించుకుని జానుడి సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఒంగోలు సుజాతనగర్ అపెక్స్ హైస్కూల్లో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జానుడి కన్వీనర్ వై. విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా శివ కోటిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. మల్ల వరపు జాన్ కేవలం ఉపాధ్యాయుడిగా మాత్రమే కాకుండా మధుర సాహిత్య భారతి సాహితీ సంస్థ స్థాపించి ఎంతో సాహిత్య కృషి చేశాడని అన్నారు. ఆయన కుమారుడు డాక్టర్ మల్లవరపు రాజేశ్వరరావు తండ్రి బాటలో విశేషంగా సాహిత్య కృషి చేశారని అన్నారు. సభలో జానుడి డైరెక్టర్ డాక్టర్ నూకతోటి రవికుమార్ మాట్లాడుతూ తమ గురువు స్మారకార్థం ప్రతియేటా పద్యాల పోటీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలుగా పాఠశాల ఉపాధ్యాయినులు కె.పద్మ, వి. శ్రీలక్ష్మి వ్యవహరించగా 50 మందికి పైగా చిన్నారులు ప ద్యాల పోటీలో పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన వేంకటేశ్వరి, ఋషితాంజలి,చైత్రలకు నగదు బహుమతులు రు.1000,500,300లు తో పాటు ప్రశంసా పత్రాలను కూడా అందజేశారు. మొత్తం 50 మందికి పైగా విద్యార్థులు ఈ పద్యాల పోటీ కార్యక్రమంలో పాల్గొనగా అపెక్స్ స్కూల్ ఏవో కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి

# బాధితులకు న్యాయం చేస్తాం

### ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 94 ఫిర్యాదులు



**ఒంగోలు, విశ్వంవాయిస్ :** ప్రజల నుండి అందే ఫిర్యాదులను పరిష్కారించుటకు కొరకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంను ఎస్పీ నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల యొక్క వ్రాతపూర్వక వినతులను ఎస్పీ స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలు సవివరంగా అడిగి తెలుసుకుని వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. అందిన ఫిర్యాదులపై ఎస్పీ సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ఆయా ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోని భాధితులకు న్యాయం అందించాలని, ఫిర్యాదులపై అలసత్వం వహించకుండా నిర్ణీత గడువులో పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ/ఆర్థిక తగాదాలు, కుటుంబ సమస్యలు, అత్తరింటి వేదింపులు, జాబ్ మోసాలు మొదలగు ఫిర్యాదులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్) ఎస్.వి శ్రీధర్ రావు, ఒంగోలు దిశా సీఐ షేక్ ఖాజావలి, ప్యానెల్ అడ్వొకేట్ బివి.శివరామకృష్ణ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# తమలపాకుతో తమాషా వంటలు

పూర్వం ఆహారం తీసుకున్న తర్వాత అరుగుదల కోసం చాలామంది తమలపాకు తప్పనిసరిగా తాంబూలంగా సేవించేవారు. ఇప్పటికీ మనకు తమలపాకు అనగానే కిళ్లీ, పాన్‌లు గుర్తొస్తాయి. శరీరంలో సాధారణ పిహెచ్ స్థాయిలను పునరుద్ధరిస్తుంది. కడుపునొప్పి, మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుందని ఆయుర్వేద వైద్యం చెబుతోంది. మరి ఇంతటి ఆరోగ్యదాయినితో మరిన్ని రకాలను తయారు చేసుకోవటం ఎలానో తెలుసుకుందాం.

**రైస్ :** కావలసినవి : తమలపాకులు – 5, అన్నం– 11/2 కప్పులు, వెల్లుల్లి -10, మినప్పప్పు-4 స్పూన్లు, ఎండుమిర్చి-5, నువ్వులు-41/2 స్పూన్లు, నూనె-4 స్పూన్లు, వేరుశనగ పప్పు-1/4 కప్పు, ఆవాలు– 3/4 స్పూను, జీలకర్ర – స్పూను, ఉల్లిపాయ-ఒకటి, ఉప్పు-తగినంత, పసుపు– 1/2 స్పూను

తయారీ : బాండీలో నూనె లేకుండా మినప్పప్పు, వెల్లుల్లి రెబ్బలు వేసి కొంచెం రంగు మారేటప్పుడు ఎండుమిర్చి, నువ్వులు ఒకదాని తర్వాత ఒకటి వేస్తూ దోరగా వేయించాలి. వీటిని చల్లారిన తర్వాత పొడిలా మిక్సీ పట్టి పక్కనుంచుకోవాలి. అదే బాండీలో నూనె వేడిచేసి వేరుశనగ పప్పు వేసి అవి వేగిన తర్వాత ఆవాలు జీలకర్ర, ఉల్లిపాయ ముక్కలు, ఉప్పు, పసుపు వేయాలి. ఉల్లి ముక్కలు ఉడికి రంగు మారేటప్పుడు బాగా సన్నగా తరిగిన తమలపాకు చీలికలు వేసి మూడు నిమిషాలు తిప్పుతూ వేయించాలి. తర్వాత అన్నం దానిలో వేసి బాగా కలిపి దింపేయాలి. అంతే తమలపాకు రైస్ రెడీ అయినట్లే.



# తులసి మాల ధరించేవారు ఈ విషయాలు తెలుసుకోవాలి..!




హిందూ మతంలో తులసి మొక్కకు చాలా ప్రదాన్యత ఉంది. తులసిని దైవంతో సమానంగా పూజిస్తారు. తులసి ఆకులను ఇతర దేవతారాధనలో ఉపయోగిస్తారు. ఇక ఆయుర్వేదంలో తులసిని గొప్ప ఔషధంగా చెబుతారు. అయితే ఆధ్యాత్మికత, దైవభక్తి మెండుగా ఉన్నవారు తులసి మాల ధరించడం, తులసి మాలతో జపం చేయడం చేస్తుంటారు. దీని వల్ల చాలా మంచి ఫలితాలు ఉంటాయి. తులసి మొక్కతో తయారయ్యే తులసి మాలను ధరించే ముందు కొన్ని నియమాలు తెలుసుకోవాలి.

**తామసిక ఆహారం :** తులసి మాల ధరించే వ్యక్తి తామసిక ఆహారానికి దూరంగా ఉండాలి. స్వచ్ఛమైన సాత్విక ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. మసాలాలు, మాంసాహారం, మద్యం అస్సలు ముట్టరాదు.



**శుద్ధి :** తులసి జపమాలను నేరుగా ధరించకూడదు. దీన్ని మొదట గంగా జలంతో శుద్ధి చేయాలి. ఆ తరువాత ఆరబెట్టాలి. నీరు ఆరిపోయిన తరువాతే తులసి మాల ధరించాలి.

**రుద్రాక్షతో :** తులసి మాల ధరించేవారు మెడలో ఇతర మాలలు ధరించరాదు. కొందరు అతి భక్తి కొద్దీ మెడలో తులసి మాల, రుద్రాక్ష మాల రెండూ కలిపి ధరిస్తుంటారు. ఇంకొందరు రెండింటిని కలిపి మాలగా తయారు చేసుకుంటారు. ఇలా చేయకూడదు. తులసి మాలను మాత్రమే ధరించాలి. లేకపోతే అశుభ ఫలితాలు ఉంటాయి. సమస్యలు ఎదురవుతాయి.

**జపమాల :** తులసి మాలను కేవలం మెడలోనే కాకుండా చేతికి కూడా ధరించవచ్చు. రోజులో దీన్ని అలాగే ఉంచుకోవచ్చు. ఏదైనా పనులు చేసే సమయంలో తులసి మాలను తీసివేసి స్నానం చేసి శుద్ధి చేసిన తరువాత మళ్లీ దీన్ని ధరించాలి.

**మంత్రాలు :** తులసి జపమాల ధరించిన వ్యక్తి ప్రతి రోజూ విష్ణువుకు సంబంధించిన మంత్రాలను జపించాలి. ఇలా చేయడం వల్ల తులసి మాలతో కలిగే ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయి. విష్ణువుకు తులసి అంటే ప్రీతి కాబట్టి తులసి జపమాలతో విష్ణు మంత్ర జపం చాలా గొప్ప ఫలితాలు ఇస్తుంది.

# సెంట్రల్ జైలు సిబ్బందికి ఆరోగ్య భద్రత కల్పిస్తాం

- గంజాయి కేసులపై ఎక్కువ దృష్టి సారిస్తున్నాం
- సైకియాట్రిస్టులను అందుబాటులో ఉంచుతాం
- ఇకనుంచి మహిళా పోలీసు స్టేషన్లుగానే దిశ స్టేషన్లు
- ప్రిజన్స్ కేఫ్ ప్రారంభించిన విపత్తుల నిర్వహణ, హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
క్షణికావేశంలో చేసిన తప్పులకు జైలు జీవితం గడుపుతున్న ఖైదీలు బయటకు వెళ్ళాక నేర ప్రవృత్తివైపు వెళ్లకుండా ఉండేందుకు ఫ్యూయల్ అవుట్ లెట్స్, ప్రిజన్ కేఫ్స్ వంటివి ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర విపత్తుల నిర్వహణ మరియు హోం శాఖ మంత్రి వంగలపూడి వనిత పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఇన్నిస్ పేట సమీపంలో వున్న సబ్ జైలు ఆవరణ లో ఏపి ప్రిజన్స్ శాఖ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు ప్రారంభించిన... అనంతరం సెంట్రల్ జైలు, మహిళా జైలు సందర్శించారు. ఈ సందర్భంగా సెంట్రల్ జైలు ఎదురుగా ఏర్పాటు చేసిన ప్రిజన్స్ కేఫ్ ని మంత్రి అనిత ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో హోమ్ మంత్రి అనిత మాట్లాడుతూ మానవతా దృక్పథంతో ఖైదీలకు మంచి ప్రవర్తన కల్గించడంలో భాగంగానే ప్రిజన్స్ కేఫ్,పెట్రోలు బంకు ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్రంలో 16సబ్ జైళ్లు,రెండు సెంట్రల్ జైళ్లు, ఒక స్పెషల్ జైలు ఉండగా,ఒక బోస్టన్ జైలు కడుతున్నట్లు వివరించారు. జైళ్లలో మొత్తం 3వేల 483మంది ఖైదీలు ఉన్నారని, ఉండాల్సిన సంఖ్య కంటే అధికంగా 700 మంది ఉన్నారని మంత్రి తెలిపారు. రాజమండ్రిలో 1200 మంది సామర్ధ్యానికి అదనంగా 50మంది ఉన్నారన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత గంజాయి కేసులపై ఎక్కువ దృష్టి పెట్టామని, రాష్ట్రంలో 1700మందిని అరెస్టు చేయగా,అందులో ఒక్క విశాఖలోనే వెయ్యిమంది వరకు ఉన్నారని, అలాగే రాజమండ్రి జైలులో 376మంది ఉన్నారని హోం మంత్రి అనిత చెప్పారు. గంజాయి కేసుల్లో అరెస్టయిన వారికోసం సైకిట్రిస్టులను ఏర్పాటుచేసి, అవగాహన కల్పించడంతో పాటు డీ ఎడిక్షన్ సెంటర్స్ కూడా పెట్టాలని భావిస్తున్నట్లు ఆమె చెప్పారు. సెంట్రల్ జైలు, మహిళా జైలు చూసాక అక్కడి ఇబ్బందులు,సౌకర్యాలు గురించి తెలుసుకున్నామని ఆమె తెలిపారు. ముఖ్యంగా స్నేహ బ్లాక్ చూసిన తర్వాత భావోద్వేగానికి గురయ్యామని హోం మంత్రి అనిత చెప్పారు. ఈ రాష్ట్రాన్ని సుదీర్ఘ కాలం పాలించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని చేయని నేరానికి 53 రోజులపాటు జైలులో ఉంచడం దారుణమని అందుకే ఆయనని పెట్టిన స్నేహ బ్లాక్ ని చూడగానే తట్టుకోలేకపోయానని చెప్పారు. అలాగే ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుని కూడా గతంలో అరెస్టు చేసి పెట్టిన బరాక్ కూడా చూశామని ఆమె తెలిపారు. అప్పుడు మా నాయకుడిని అరెస్టు చేసినపుడు ఎంతగానో బాధపడ్డామని ఇప్పుడుఅదే జైలుకి సందర్శనకు వచ్చామని ఆమె వివరిస్తూ,రోజులు అన్నీ ఒకేలా ఉండవన్నారు. అదే ప్రజాస్వామ్యం గొప్పతనమని అన్నారు. ఏ తప్పు చేయనివాడు అందులోకి వెళ్లకూడదన్నదే తమ భావనగా ఆమె చెప్పారు. ఇక జైలు సిబ్బంది చెప్పిన విషయాలు,సమస్యలు తెలుసుకున్నామని, ముఖ్యంగా సివిల్ పోలీసుల మాదిరిగా ఆరోగ్య భద్రత కల్పించాలని కోరారని,ఇప్పటివరకు ఆరోగ్య భద్రత లేకపోవడం శోచనీయమని ఆమె పేర్కొంటూ వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఆరోగ్య భద్రత కల్పించనున్నట్లు ఆమె తెలిపారు. ఖైదీలకు క్షమాభిక్ష గత ఐదేళ్లలో అసలు పట్టించుకోలేదని హోం మంత్రి అనిత గుర్తుచేస్తూ క్షమాభిక్ష ఇచ్చే విషయంలో త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. గత 24ఏళ్లుగా జైలులో ఉండిపోయా నంటూ ఒక ఖైదీ తన దృష్టికి తెచ్చాడని ఆమె పేర్కొన్నారు. అలాగే పెరోల్ నిబంధనలను కూడా సమీక్షిస్తామన్నారు. గతంలో ఒక వ్యక్తి ష్యూరిటీ ఇస్తే సరిపోయేదని, ఈ నిబంధన మార్చడం వలన ఇబ్బంది వస్తోందని గమనించామని ఆమె చెబుతూ దీన్ని సమీక్షించి నిర్ణయం తీసుకుంటామన్నారు. దిశ చట్టమే లేకుండా దిశా పోలీసు స్టేషన్లు పెట్టడంలో అర్ధం లేదని హోమ్ మంత్రి పేర్కొంటూ గతంలో మాదిరిగా మహిళా పోలీస్ స్టేషన్లుగానే వ్యవహరించనున్నట్లు ఆమె స్పష్టం చేసారు. ఐదేళ్లుగా ఒక విధానంలో వెళ్ళినపుడు మార్పు రావడానికి కొంత సమయం పడుతుందని,మొత్తం మీద ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను మళ్ళీ తీసుకొస్తున్నట్లు ఆమె చెప్పారు. పోలీసుల్లో శారీరక దృఢత్వాన్ని పెంచే దిశగా నెట్ ప్రాక్టీస్ క్రికెట్ ను మంత్రి అనిత ప్రారంభించి బ్యాట్ తో క్రికెట్ ను ఆడగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు బౌలింగ్ చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో హోంమంత్రి వెంట ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి,ఆదిరెడ్డి వాసు,జైళ్ల ఐజి విశ్వజిత్,డి.ఐ.జి. ఆఫ్ ప్రిజన్స్ ఎం ఆర్ రవి కిరణ్, సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాహుల్ ,మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, తదితరులు పాల్గొన్నారు.





## పాత్రికేయులకు అండగా
# కూటమి ప్రభుత్వం
### ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**అంబాజీపేట, విశ్వంవాయిస్ న్యూస్ ప్రతినిధి :**
పాత్రికేయులకు అండగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. ది అంబాజీపేట జర్నలిస్ట్ అసోసియేషన్ (తాజా)కు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణను పి. గన్నవరంలోని జనసేన పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. ఈసందర్భంగా అధ్యక్షులు పళ్ళ సూర్య ప్రకాశరావు (బాబ్జి) ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. తాజా క్లబ్ గౌరవాధ్యక్షులు మద్దింశెట్టి శ్రీనివాస్, అధ్యక్షులు పళ్ళ బాబ్జి, కోశాధికారి ఐ.ప్రఫుల్ కుమార్, ఉపాధ్యక్షులు కోన సత్తిబాబు, జల్లి విక్టర్ కుమార్, గుత్తుల ఏడుకొండలు, సహాయ కార్యదర్శి దంగేటి సోమేశ్, సభ్యులు గోసంగి శ్రీనివాస్, తాజా మాజీ అధ్యక్షులు మట్టపర్తి శ్రీనివాస్ లను ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు శిరిగినీడి వెంకటేశ్వరరావు,వాసంశెట్టి కుమార్, సాధనాల వెంకటేశ్వరరావు, మైపాల తాతాజీ, ఏడిద నాగబాబు, తాటికాయల శ్రీను, నేదునూరి వీర్రాజు, చిన్నం బాల విజయరావు తదితరులు పాల్గొన్నారు.


## శంఖవరం మండల తహసీల్దారుగా
# పోతురాజు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**
కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం పూర్వపు తాహసిల్దారు వి.రాజకుమారి స్థానంలో కొత్త తహసీల్దారుగా ఎస్.పోతు రాజు నియమితులు అయ్యారు. ఈ మేరకు ఆయన సోమవారం ఉదయం విధుల్లో చేరి బాధ్యతలను స్వీకరించారు. కాకినాడ రెవెన్యూ డివిజనులోని తాళ్లరేవు మండలం తహసీల్దారుగా పని చేస్తూ 2024 సార్వత్రిక ఎన్నికల విధుల నిమిత్తం ఏలూరు జిల్లా కైకలూరు మండల తహశీల్దా రుగా నియమితులు అయ్యారు. ఇక్కడ తాహసిల్దారుగా, సహాయక ఎన్నికల అధికారి గానూ విధులను నిర్వర్తించారు. ఈ ఎన్నికలు అనంతరం పూర్వ జిల్లాల బదిలీల్లో భాగంగా కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఉత్తర్వుల మేరకు శంఖవరం మండల తహసీల్దారుగా నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా ఉపతాహసిల్దారు పెదిరెడ్ల శ్రీనివాస్, రీ సర్వే ఉప తాహసిల్దారు మారే కార్తీక్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బసవా రేవతి, టైపిస్ట్ యర్రా కోటేశ్వరరావు, గ్రామ వీఆర్వోలు, సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది కొత్త తాహసిల్దారు పోతురాజుకు పుష్ప గుచ్ఛాలను ఇచ్చి ఘన స్వాగతం పలికారు. దీనికి ముందు ఈ రోజు ఉదయం ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను మర్యాద పూర్వకంగా నూతన తాహసిల్దారు పోతురాజు కలిసారు.

## పారదర్శవంతమైన న్యాయసేవలు అందించి
# అందరి మన్ననలు పొందాలి

**'ఎంపవర్ యువర్ లీగల్ ప్రాక్టీసు' కార్యాలయాన్ని రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా ప్రారంభం**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**
స్థానిక టి.నగర్ చింతలూరి వారి వీధిలో "ఎంపవర్ యువర్ లీగల్ ప్రాక్టీసు" కార్యాలయం ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత, రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరిలు లాంఛనంగా ప్రారంభించారు. సామాన్య, పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారితో పాటు అన్ని వర్గాల ప్రజల కోసం ఈ విభాగం పారదర్శవంతంగా న్యాయపరమైన సలహాలు అందించి అందరి మన్ననలను అందుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ ఎంపవర్ యువర్ లీగల్ ప్రాక్టీసు కార్యాలయం ద్వారా న్యాయవాదులు చిత్తశుద్ధితో ప్రజలకు న్యాయ సేవలు అందిస్తూ పార్టీపరంగా పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. డాక్టర్ అనుసూరి ప్రియాంక మాట్లాడుతూ ఎంపవర్ యువర్ లీగల్ ప్రాక్టీస్ యాప్ ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. న్యాయ సలహాలు, సూచనలు, సంప్రదింపుల కోసం ప్రజలు ఎక్కడికో వెళ్ళనక్కర్లేదని ఈ యాప్ ద్వారా పూర్తి న్యాయ సహాయం పొందవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రూరల్ తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు అనపర్తి వీరభద్రరావు మాట్లాడుతూ న్యాయప రంగా ప్రజలకు ఎదురయ్యే సమస్యలను లీగల్ ప్రాక్టీస్ అనే యాప్ లో న్యాయ సహాయం పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపవర్ యువర్ లీగల్ ప్రాక్టీస్ కార్యదర్శి గడ్డం రాజ్ కుమార్ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నరసింగ శ్రీనివాసు,రాష్ట్ర కార్యదర్శి సింగ్ సురేంద్ర ప్రసాద్ లు పాల్గొన్నారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నిమ్మలపూడి గోవిందు, శిలం గోవిందు, వెంకట్రావు, ఎం.సత్య శివప్రసాద్, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పేరిట
# నీచ రాజకీయాలు కట్టిపెట్టండి

**చిన్న చిన్న ఘటనలను బూచిగా చూపించి చేసే కుట్రలు ఫలించవు**
**వైసిపి నేతలకు టిడిపి జిల్లా ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి ఖండవల్లి లక్ష్మి**



**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ పేరుచెప్పుకుని వైసిపి నేతలు నీచ రాజకీయాలకు పాల్పడడం శోచనీయమని రాజానగరం టీడీపి జిల్లా ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఎస్సి సెల్ మహిళ విభాగం స్టేట్ చైర్ పర్సన్ ఖండవల్లి లక్ష్మి అన్నారు. విజయవాడ నడిబొడ్డులోని అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పంపై దాడికి పాల్పడడం చాలా దారుణమని వైసిపి నేతలు తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు. తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు హుందా గా ఉంటారని, ప్రజలకు మేలు చేయడంపైనే దృష్టి పెడతారని ఆమె అన్నారు. వైసిపి నేతల మాదిరిగా నీచ రాజకీయాలు చేయడం,కుయుక్తులు, కుట్రలు పన్నడం తమ నాయకుడికి అలవాటు లేదని ఆమె స్పష్టం చేసారు. అంబేద్కర్ పేరుచెప్పి రాజకీయాలు చేస్తున్న జగన్ అసలు అంబేద్కర్ పేరుతొ ప్రజలు ఒరగబెట్టిందేమిటని ఆమె ప్రశ్నించారు. దాడులు మీకు మీరే చేయించుకుని, ఎదుటివారిపై బురదజల్లి లబ్ది పొందాలని చూస్తే ప్రజలు సహించబోరని ఖండవిల్లి లక్ష్మి అన్నారు. గడిచిన ఎన్నికలలో ప్రజలు దారుణంగా ఓడించినప్పటికీ వైసిపి నేతలు గుణపాఠం నేర్చుకోకుండా ఇంకా నీచ రాజకీయాలు చేయడం తగదన్నారు. చంద్రబాబు ప్రజలకు మంచి చేస్తుంటే, సహించలేక,ఏదో ఒక విధంగా బురద జల్లాలని చూడడం సబబు కాదన్నారు. ఇప్పటికైనా కుట్రలు, కుతంత్రాలకు స్వస్తి పలికి ప్రజల మనసులను గెలుచుకునే కార్యక్రమాలు చేయాలని ఆమె హితవు పలికారు.

# కిక్ బాక్సింగ్ క్రీడను ప్రోత్సహించడానికి స్టేడియం రింగ్‌ను ఏర్పాటు చేయాలి

**కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేత**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
కిక్ బాక్సింగ్ క్రీడను ప్రోత్సహించడాని కి స్టేడియం రింగులు ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనంద బాలు అన్నారు. రాజమహేంద్రవరం 31వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలు రాజమండ్రిలో ఎస్కేవిటి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో రెండు రోజులు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా టీడీపీ రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్ జ్యోతి ప్రజ్వలన చేసి కంపిటేషన్స్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కిక్ బాక్సింగ్ జాతీయ అధ్యక్షులు సంతోష్ కె.అగర్వాల్, రాష్ట్ర అధ్యక్షులు జి.ఆనంద్ బాలు రాష్ట్ర కార్యదర్శి పి.ఆనంద్ ఆచార్య రాజమండ్రి కిక్ బాక్సింగ్ ఛైర్మెన్ రొంపిచర్ల ఆంటోనీ దాస్ ఆధ్వర్యంలో రవిరామ్ కిరణ్ శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా గోరంట్ల రవిరామ్ కిరణ్ మాట్లాడుతూ ఈరోజు రాజమండ్రి ఎస్.కే.వి.టీ పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీల లో రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది క్రీడా కారులు పాల్గొన్నారని తెలిపారు. ఈ పోటీలు నిర్వాహస్తున్న 17వ వార్డ్ టీడీపీ ఇంచార్జి రొంపిచర్ల ఆంటోనీ దాస్, కిక్ బాక్సింగ్ అసోసియేషన్ కు అయన శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవంటి క్రీడలు ఎంతో మంది యువతి యువకులకు స్ఫూర్తిగా తీసుకుని యువత అనేక క్రీడాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు కిక్ బాక్సింగ్ సరైన స్థలం లేకపోవడం చాలా బాధకారం అని అన్నారు. త్వరలోనే రాజమహేంద్రవరం రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి దృష్టికి తీసుకువెళ్లి కిక్ బాక్సింగ్ కోర్ట్ కి స్థలం ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. కిక్ బాక్సింగ్ పోటీలలో ఓవరాల్ ఛాంపియన్గా విశాఖపట్నం క్రీడాకారులు గెలుపు పొందినట్లు తెలిపారు. అలాగే రెండో స్థానంలో రాజమండ్రి క్రీడా కారులు గెలుపొందారని అన్నారు. మూడో స్థానంలో కాకినాడ జిల్లా రామచంద్రపురం క్రీడాకారులు గెలుపొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డ్ ఇంచార్జి శీలం గోవింద్,చీఫ్ ఆర్గనైజర్ ఎం. గణేష్, ఆర్గనైజర్ ఎన్.గిరి వెంకట రమణ,స్టేట్ కోచ్గా ఎం.భవాని శంకర్, రొంపిచర్ల ఆంటోనీ దాస్ వారి మిత్ర బృందానికి అభినందనలు తెలిపారు.

# బాలికలపై తల్లిదండ్రులు చాలా అప్రమత్తంగా ఉండాలి

- సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ఇంస్టాగ్రామ్లో వచ్చే వాటిని చూసి, నమ్మి, జీవితాలను పాడు చేసుకోవద్దు - సంచలనం రేపిన ఇద్దరు బాలికల కిడ్నాప్ కేసును ఛేదించిన జిల్లా పోలీసులు- ముద్దాయిని చెన్నై సమీపంలో రెస్క్యూ చేసి పట్టుకున్న పోలీసులు - ఇద్దరు బాలికలను సురక్షితంగా వారి తల్లికి అప్ప చెప్పడం జరిగింది.- ముద్దాయిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించడం జరిగింది.- బాలికలు, మహిళలు పట్ల నేరాలకు పాల్పడే వారినిపేక్షించేది లేదు,- చట్ట ప్రకారం కఠినమైన చర్యలు ఉంటాయి. - తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. కిషోర్



రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ క్రైమ్ న్యూస్:రాజమహేంద్రవరం స్థానిక దిశా పోలీస్ స్టేషన్లో సోమవారం సాయంత్రం తూర్పుగోదావరి జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ డి నరసింహా కిషోర్ పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒరిస్సా రాష్ట్రం బరంపురంకి చెందిన ఒక ఆమె తన భర్తతో విడిపోయి, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడితో కలిసి గత 8 సంవత్సరాలుగా ధవళేశ్వరం గ్రామంలో నివాసం ఉంటూ చిన్న చిన్న పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నది.ఆమె ఇద్దరు కుమార్తెల ఒకరికి 15 సం.లు,రెండవ కుమార్తెకు 14 సం.లు, కుమారుడి వయసు 8 సం.లు.కుమార్తెలిద్దరూ కాకినాడలో ఒక హాస్టల్ లో ఉంటూ చదువుకుంటున్నారు. ఈ సంవత్సరం మే నెలలో సెలవుల కారణంగా ధవళేశ్వరం గ్రామంలో తల్లి ఇంటి వద్దకు వచ్చారు.సుమారు నాలుగు నెలల క్రితం మారోజు వెంకటేష్ అను వ్యక్తి రైల్వేలో టికెట్ కలెక్టర్ గా పనిచేస్తున్నాను అని చెప్పి వీరు ఉంటున్న ఇంటి పై పోర్షనులో అద్దెకు దిగాడు, అతనితో పాటు ఒక 17 సంవత్సరాల అమ్మాయి ఉంది. ఆమెను తన చెల్లి అని అక్కడి వారందరికీ చెప్పేవాడు. ఇరుగు పొరుగు వారితో సఖ్యంగా ఉంటూ, ఆ ఇద్దరు పిల్లలను మచ్చిక చేసుకుని, వారి కుటుంబంతో సన్నిహితంగా మెలిగేవాడు. పిల్లల తల్లిని అక్క అని పిలిచేవాడు. ఆమెను, ఆమె పిల్లలను, అలాగే పక్క పోర్షన్ లో నివాసం ఉండే మరొక ఇద్దరు కుర్రవాడు, బాలికలను తీసుకుని, జూన్ నెలలో అరకు వెళ్లి మూడు రోజులు ఉండి వచ్చారు. అలాగే తిరుపతి వెళ్లి మూడు రోజులు ఉండి, విజయవాడ గుడికి వెళ్లి వచ్చారు. రాజమండ్రి లో షాపింగ్ మాల్ లకు, గోదావరి ఘాట్ లకు, హొటల్ లకు వారిని తీసుకుని వెళ్ళాడు. ఆ విధంగా వారి కుటుంబం తో బాగా సన్నిహితంగా మెలిగాడుతల్లికి రైల్వేలో ఉద్యోగం ఇప్పిస్తాను అని చెప్పి జూలై 10వ తేదీన ఆమెను ఆమె చిన్న కుమార్తెతో విజయవాడ తీసుకుని వెళ్ళి ఒక లాడ్జిలో ఉంచాడు.ఆమె దగ్గర ఉన్న డబ్బులు తీసుకొని ఆమెకు ఉద్యోగం ఇప్పిస్తాననే నెపంతో అప్పుడప్పుడు రైల్వేస్టేషన్కు తీసుకువెళ్లి అక్కడ సీసీ కెమెరాల ముందు నిలబెట్టి కెమెరా ద్వారా నీకు అటెండెన్స్ తీసుకుంటున్నారు అని చెప్పి నమ్మించాడు. తర్వాత ధవళేశ్వరం వచ్చి ఆమె కుమారుడిని తీసుకుని వెళ్లి ఆమె దగ్గరకు చేర్చాడు. ఆమె చిన్న కుమార్తెను తీసుకుని విజయవాడ నుంచి జూలై21వ తేదీన బయలుదేరి ధవళేశ్వరం వచ్చాడు. ఆమె కుమార్తెలు ఇద్దరినీ హాస్టల్ లో దించుతాను అని తల్లికి చెప్పి ఇద్దరు పిల్లలను తల్లితో ఫోన్లో మాట్లాడించి హాస్టల్ కి వెళ్తున్నాము అని చెప్పి జూలై 22వ తేదిన ఇద్దరు పిల్లలను తీసుకునివెళ్ళాడు. ఆ తర్వాత కూడా తాను ఒక్కడే విజయవాడ వెళ్లి ఆమెను కలిసి వచ్చాడు.తాను 2023 జూన్ నెలలో తీసుకువచ్చినటువంటి విజయనగరం జిల్లాకు చెందిన బాలికను జూలై 28వ తేదీన రాజమహేంద్రవరం బస్టాండ్ లో బస్సు ఎక్కించి విశాఖపట్నం కు పంపించేశాడు. పది రోజుల్లో నేను వచ్చి పెళ్లి చేసుకుంటానని ఆమెతో నమ్మబలికాడు. 28వ తేది నుండి అతని ఫోన్ స్విచ్ ఆఫ్ రాగా, తల్లికి అనుమానం వచ్చి, జూలై 29వ తేదీన ధవళేశ్వరం తిరిగి వచ్చి, హాస్టల్ వారితో మాట్లాడగా, తన పిల్లలు హాస్టల్ చేరుకోలేదు అని తెలిసింది. దానితో జూలై 30వ తేదిన ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు ఇవ్వగా వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. బాలికల మిస్సింగ్ విషయం తెలుసుకున్న జిల్లా యస్.పి.డి. నరసింహ కిషోర్ ఈ విషయాన్నీ సీరియస్ గా తీసుకుని త్వరితగతిన వారిని కనిపెట్టాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. యస్.పి.ఆదేశాల ప్రకారం, నాలుగు ప్రత్యేక బృందాలు, రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాలకు (విజయవాడ, గుంటూరు, కర్నూలు, నెల్లూరు,హైదరాబాదు మరియు విజయనగరం జిల్లా) పంపడం జరిగింది. అదేవిధంగా రాజమహేంద్రవరం, ధవళేశ్వరం పరిసర ప్రాంతాలలో మూడు బృందాలతో ఎంక్వయిరీ చేయడం జరిగింది. 22 వ తేదీ తర్వాత రాజమహేంద్రవరంలో ఒక హొటల్లో ఒకరోజు,ఆ తర్వాత నెల్లూరులో ఒక హొటల్లో ఒకరోజు పైగా ఆ పిల్లలు మరియు మారోజు వెంకటేష్ ఉన్నట్లుగా గుర్తించడం జరిగింది. జూలై 28వ తేదీ సాయంత్రం 7 గంటల తర్వాత నుండి గుంటూరు ప్రాంతంలో అతని ఫోను స్విచ్ ఆఫ్ చేసాడుదర్యాప్తులోని అంశాల ప్రకారం ఈ కేసును కిడ్నాప్ కేసుగా నమోదు చేయడం జరిగింది. కేసు దర్యాప్తు లోని పురోగతి ఎప్పటికప్పుడు ఆమె తల్లికి తెలియపరుస్తూ ఉండడం జరిగింది. ఆమె కూడా తరచుగా పోలీస్ స్టేషన్కు వచ్చి కనుక్కొని వెళుతూ ఉందిజిల్లా ఎస్పీ యొక్క దిశా నిర్దేశాల ప్రకారం రాజమహేంద్రవరం సౌత్ జోన్ డి.యస్.పి. ఏం.అంబికా ప్రసాద్ పర్యవేక్షణలో ధవళేశ్వరం ఇన్స్పెక్టర్ జీవివి వినయ్ మోహన్, ఎస్ ఐ హరికృష్ణ బృందం ఈ కేసు దర్యాప్తు చేయడం జరిగింది. నూతనంగా ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించినటువంటి టీ గణేష్ కూడా ఈ దర్యాప్తులో పాల్గొనడం జరిగిందినిందితుడు మారోజు వెంకటేష్ మరియు ఇద్దరు బాలికల ఫోటోలను అనేక మీడియా గ్రూప్స్ లోనూ మరియు సోషల్ మీడియా గ్రూపుల లో సర్క్యు లేట్ చేయడం జరిగింది. ఆ తర్వాత వచ్చినటువంటి పక్కా సమాచారంతో ప్రత్యేక పోలీసు బృందాన్ని చెన్నై సమీపంలోని కోరుకుపెట్టాయి వద్దకు పంపడం జరిగింది. ఆర్పిఎఫ్ పోలీసు వారి సహకారంతో ముద్దాయి మారోజు వెంకటేష్ (29 సం.లు) అతనితో పాటు ఉన్నటువంటి ఇద్దరు బాలికలను ఒక ట్రైన్లో వెళుతుండగా తమిళనాడులోని చెన్నైకు సమీపంలో ఉన్నటువంటి కోరుకుపెట్టాయి వద్ద నిన్న అనగా ఆగష్టు 11న సాయంత్రం సమయంలో పట్టుకోవడం జరిగింది. వారిని సోమవారం 12తేదీ ఉదయం సమయంలో ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ తీసుకురావడం జరిగింది. వీరిని పట్టుకోవడంలో తూర్పుగోదావరి జిల్లా పోలీసు బృందానికి నెల్లూరు జిల్లా ఎస్పీ వారి సిబ్బంది, తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఆర్ పి ఎఫ్ అండ్ జి ఆర్ పి వారు కూడా సహకారం అందించారు.వారందరికీ కూడా తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు. నిందితుడు తన నేరాన్ని ఒప్పుకోవడం జరిగింది. అతను ఈ పిల్లలిద్దరితో "మీ అమ్మ మీ నాన్నను చంపేసిందని, పోలీసు వారు జైలుకి పంపించారని, ఇప్పుడు అప్పుడే జైలు నుండి బయటకు రాదు కాబట్టి నాతోనే ఉండాలని" చెబుతూ లాడ్జి రూములలో వాళ్ళిద్దరికీ వేర్వేరుగా తాళిబొట్టు లాంటిది కట్టి, వీడియో తీసి పెళ్లయినట్లే అని వాళ్లను మభ్య పెట్టాడు.ఆ నెపంతో వాళ్లను లొంగదీసుకుని తనతోనే ఉంచుకొని తిప్పుకున్నాడు.నెల్లూరులో ప్రగతి నగర్ లో ఒక చిన్న ఇల్లు అద్దెకు తీసుకొని వారితో అక్కడ ఉన్నాడు. తన వద్దనే ఉన్నటువంటి ఆ పిల్లల తల్లి సెల్ఫోన్ ద్వారా ఆమె అకౌంట్లో ఉన్న సుమారు రెండు లక్షల రూపాయలు డబ్బులు తన ఎకౌంట్ కు బదిలీ చేసుకొని తీసేసుకున్నాడు. ఈ బాలికలు వారి తల్లి అందరు కూడా ముద్దాయి మాయమాటలు నమ్మారు. అతను ఇంస్టాగ్రామ్ అకౌంట్లు ఓపెన్ చేసి అందులో అప్లోడ్ చేసినటువంటి రీల్స్ చూసి ప్రభావితమయ్యారునిందితుడు మారోజు వెంకటేష్ (29సం.లు), పెదమానపురం, దత్తిరాజేరు మండలం,విజయనగరం జిల్లా, ను అరెస్ట్ చేసి అతని వద్ద నుండి రైల్వే టీ సీ లు క్యారీ చేసేటటువంటి బ్యాగు,రైల్వే టిసి లు ట్రైన్లో టిక్కెట్లు లేని వారికి వ్రాసే రసీదు బుక్కులు, రైల్వే టిసి గా తయారు చేయించుకున్నటువంటి నకిలీ ఐడెంటిటీ కార్డు, మూడు సెల్ ఫోన్లు, ఫిర్యాది అకౌంట్ నుండి తాను తీసుకున్నటువంటి డబ్బులో మిగిలినటువంటి 69,600- రూపాయలు నగదు లను స్వాధీనం చేసుకోవడం జరిగింది ముద్దాయిపై బి.ఎన్.ఎస్ 2023 చట్టంలోని సెక్షన్లు 137 (2), 143 (5), 144 (1) 64 (1) 64 (2) (ఏం), 65 (%శ్రీ%) పోస్కో చట్టం 2012 చట్టంలోని సెక్షన్లు 5 రెడ్ విత్ 6 లతో కేసు నమోదు చేయడం జరిగింది. బాలికలు ఇద్దరిని వైద్య పరీక్షల నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. వారి యొక్క సంరక్షణ కోసం జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వారికి తెలియపరచడం జరిగింది. వారి శాఖ వారు కూడా పిల్లలను అరా తియ్యడం జరిగింది.ముద్దాయిని రిమాండ్ రిపోర్టు తో గౌరవ 3వ అడిషినల్ జుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టు వారి వద్దకు పంపడం జరుగుతుంది.కోర్టు వారి ఆదేశాల అనంతరం అతనిని రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించడం జరుగుతుంది. ఈ కేసులో తదుపరి దర్యాప్తును రాజమహేంద్రవరం మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి కె. వెంకటేశ్వరరావుకు ఎండార్స్ చేయడం జరిగింది.ఈ కేసు దర్యాప్తులో మంచి టీం వర్క్ చేసి బాలికలను రెస్క్యూ చేయడం లోను ముద్దాయిని అరెస్టు చేయడంలోనూ కీలకమైన పాత్ర జి.వి. వినయ్ మోహన్, టి.గణేష్, బి.సూర్య అప్పారావు, సబ్ ఇన్స్పెక్టర్లు బి హరిబాబు,టీ క్రాంతి కుమార్,బి నాగ దుర్గాప్రసాద్,ఏం. అయ్యప్ప రెడ్డి,బి వినోద్, చావా సురేష్, మరియు ఇతర సిబ్బంది అందరిని జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించడం వారికి నగదు రివార్డులను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... సోషల్ మీడియా ప్లాట్ఫామ్ అనగా ఇంస్టాగ్రామ్ వంటి వాటిలో వచ్చేటటువంటి వాటిని చూసి, నమ్మి, ప్రభావితం అయిపోయి జీవితాలను పాడు చేసుకోవద్దని, ముఖ్యంగా బాలికలు వారి తల్లిదండ్రు లు ఈ విషయం లో చాలా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

## నూతన తాసిల్దార్‌గా ఆర్.వి వెంకటేశ్వరరావు.



ఏలేశ్వరం: విశ్వం వాయిస్ న్యూస్. ఏలేశ్వరం మండలతాసిల్దార్ గా ఆర్ వి వెంకటేశ్వరరావు పదవి బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇక్కడ తాసిల్దార్ గా పనిచేస్తున్న వై రంగారావు కృష్ణాజిల్లాకు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో ఆర్ వి వెంకటేశ్వరరావు ఏలేశ్వరం తాసిల్దార్ గా ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో తాను ఇక్కడ సూపర్నెంట్ గా పనిచేసిన అనుభవం ఉందన్నారు. స్థానిక పరిస్థితులపై పూర్తి అవగాహన ఉందన్నారు. తాసిల్దార్ కార్యాలయం వచ్చే ప్రజలు దళారులను నమ్మవద్దని నేరుగా తనను కలసి వారి సమస్యలను వివరించాలని ఆయన సూచించారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ జి రవి, వీఆర్వోలు, కార్యాలయం సిబ్బంది నూతన తాసిల్దార్ కు అభినందనలు తెలిపారు.

## పాలిటెక్నిక్ కళాశాల సమస్యలు పరిష్కరించాలి




విశ్వం వాయిస్ న్యూస్ రామచంద్రపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సమస్యలు పరిష్కరించాలని, ప్రత్యమ్యాయం చూపించకుండా పాలిటెక్నిక్ కాలేజీని తొలగించాలని నిర్ణయం సరైంది కాదని, పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని వెంటనే పూర్తి కోరుతూ పిడిఎస్యు ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు .ఈసందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్దు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 2014లో కృత్తివేంటి పంతులు ఎండోమెంట్ భవనంలో క్లాసులు ప్రారంభించారని,ఆనాడు సుమారు 400 మంది విద్యార్థులు ఉండేవారిని తెలియజేస్తూ,కాని ఇప్పుడున్న పరిస్థితిలో ఈ గవర్నమెంట్ కాలేజీలో సౌకర్యాలు లేక ఏఐసిటి నిబంధన ప్రకారం సీట్లు తొలగించుకున్నారని వాపోయారు.క్రమేపి సీట్లు తగ్గుతూ వస్తున్నాయని,ప్రస్తుతం 120 మంది విద్యార్థులు ఉన్నారని,కనీసం వారికి తాగడానికి కూడా వాటర్ లేదని అన్నారు.పాలిటెక్నిక్ కాలేజీలో ఇప్పుడు 120 సీట్లు ఉన్నాయని అయినా సౌకర్యాలు,తరగతి గదులు, మరుగు దొడ్లు,తాగడానికి వాటర్ లేక,బోధన అధ్యాపకులు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఒక్క పోస్టు కూడా పర్మినెంట్ లేక డిప్యూటీ బోధన అధ్యాపకులు పనిచేస్తున్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో రామచంద్ర పురం పిడిఎస్ యు కే.నవీన్ కుమార్ సాయిరాం, డి.ఆదిత్య,బి.తేజ సాయిరాం,పి తేజ ,భీమేష్ మౌనిక నాయకులు . తదితరులు పాల్గొన్నారు

## వైఎం వి ఎ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం


### సమాజ హిత కార్యక్రమాలతో రాణించాలని వక్తల పిలుపు



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:స్థానిక గోదావరి గట్టున గల వైఎంవిఏ హాలులో వైఎంవిఏ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం ఉదయం ఘనంగా జరిగింది. విశిష్ట అతిథిగా ఎపిఐఐసి మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం, ముఖ్య అతిథిగా ఎపి ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కుసుమంచి సుబ్బారాయలు, గౌరవ అతిథిగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు కంచర్ల వెంకట్రావు పాల్గొన్నారు. వైఎంవిఏ 2024 - 25 నూతన అధ్యక్షుడు మైలవరపు శ్యామలరావు, కార్యదర్శి కన్నెగొళ్ళ రవికాంత్, కోశాధికారి కొత్త వెంకట కిషోర్, ఉపాధ్యక్షుడు బొండాడ ప్రభాత్, అప్పన షణ్ముఖ్ రంగరాజు, తోట లక్ష్మీనారాయణ (కన్నా), సహాయ కార్యదర్శులు గొల్లపూడి నాగేంద్ర కుమార్, బత్తుల సిద్ధార్ధ, కారుమూరి చరణ్ తేజ్, సాహిత్య కార్యదర్శి సత్యవరపు విశ్వనాధ గుప్తా, క్రీడా కార్యదర్శి చెన్నా శివ, సాంస్కృతిక కార్యదర్శి చిలకల రమేష్, ఎఫ్ సిసి కార్యదర్శి చొప్పెర్ల రమణ, అలాగే కార్యవర్గ సభ్యులతో వైశ్య ప్రముఖులు పొలసానపల్లి హనుమంతరావు, ప్రమాణస్వీకారం చేయించారు. ఇప్పటివరకు అధ్యక్షులుగా పనిచేసిన కోడూరి శేషగిరిరావు, కార్యదర్శి నాళం లోక విశ్వకల్యాణ్ కోశాధికారి కాకి రామకృష్ణ తదితరుల నుంచి బాధ్యతలు కొత్త కార్యవర్గం బాధ్యతలు స్వీకరించింది ఈసందర్బంగా శివరామ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఎంతో చరిత్ర గల వైఎంవిఏ కు ఎందరో ప్రముఖులు సారధ్యం వహించి, సేవా కార్యక్రమా లతో మంచి పేరు తెచ్చారని అదేవిధంగా నూతన కార్యవర్గం కూడా సమాజ హిత కార్యక్రమాలతో వైఎంవిఏ పేరుని ఇనుమడింప జేయాలని సూచించారు. తనవంతు సహకారం కూడా ఉంటుందన్నారు. నూతన కార్యవర్గాన్ని అభినందించారు. వక్తలు మాట్లాడుతూ వైఎంవిఏ కార్యవర్గం మంచి కార్యక్రమాలతో ముందుకెళ్లాలని సూచించారు. నూతన అధ్యక్షుడు మైలవరపు శ్యామలరావు, కార్యదర్శి కన్నెగొళ్ళ రవికాంత్, కోశాధికారి కొత్త వెంకట కిషోర్ మాట్లాడుతూ పెద్దలు నడిచిన బాటలో పయనిస్తూ, మరిన్ని సేవా కార్యక్రమాలతో వైఎంవిఏ కీర్తిని ఇనుమడింప జేస్తామని అన్నారు. ఈసందర్బంగా నూతన కార్యవర్గాన్ని సత్కరించారు. పలువురు పూలమాలలతో ముంచెత్తారు. 60మంది పేద వైశ్య విద్యార్థులకు స్కాలర్ షిప్స్ అందజేశారు. మండవిల్లి శివ, సత్యవరపు గోకుల మురళి, ఇన్నమూరి రాంబాబు, ఇన్నమూరి దీపు, సత్యవరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ మండపం ఎస్సీ ఎస్టీలకు ఇవ్వకపోవడం దారుణం

- కళ్యాణ మండపాన్ని పంచాయితీ ఆధ్వర్యంలోనే కొనసాగించి, అందరికీ ఇవ్వాలి
- తమకు న్యాయం చేయాలని మురమండలో ఆందోళనకారుల నిరసన



కడియం, విశ్వం వాయిస్ న్యూస్:కడియం మండలం మురమండ గ్రామంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన కళ్యాణ మండపాన్ని యధావిధిగా పంచాయితీ అధీనంలో ఉంచి గ్రామస్తులందరికీ ఎలాంటి వివక్ష లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మురమండ అంబేద్కర్ కమిటీ ఆందోళన నిర్వహించింది. ఆందోళన కారులు పి రాజారావు, మాజీ వార్డు మెంబర్ గంగరాజు, ఎంపిటిసి ఎం మంగ, జివి సత్యనారాయణ, వై ప్రకాశం, టి రాజు, టి గంగరాజు, పి సత్యనారాయణ పాల్గొ న్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ .. మురమండ గ్రామంలో కళ్యాణ మండపం అన్ని వర్గాల వారికీ పెళ్లిళ్లకు ఇస్తూ, ఎస్సీ , ఎస్టీ వర్గానికి చెందినవాళ్లకు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం దారుణమని పేర్కొ న్నారు. మొదట్లో కమ్యూనిటీ హాలుగా కట్టి, తర్వాత దాన్ని కల్యాణ మండ పంగా మార్చేసి, ఎస్సీ ఎస్టీలకు ఇవ్వడం లేదని వారు ఆరోపించారు. ప్రభుత్వ నిధులతో ప్రభుత్వ స్థలంలో కళ్యాణ మండపం నిర్మించారని, అయితే ఇక్కడ ఎస్సీ ఎస్టీలకు ఇవ్వకుండా వివక్ష చూపిస్తే, గ్రామస్తుల పిర్యాదు మేరకు పంచాయితీ వాళ్ళు స్వాధీనం చేసుకుని అన్ని వర్గాలకు ఇవ్వాలని2023లో తీర్మానించడంతో అందరికీ కేటాయించారని తెలిపారు. అయితే ఇటీవల అధికార పార్టీ ప్రోద్భలంతో తాళాలు పగులగొట్టి ఆక్రమించారని, కమ్మ అసోసియేషన్ దీన్ని రాసివ్వాలని పంచాయితీ సెక్రటరీపై వత్తిడి తెచ్చి, గ్రామంలో భయానక వాతావరణం సృష్టించారని వారు ఆవేదన చెందారు. ఎంపీ, ఎం ఎల్ ఏ లాడ్స్ నిధులు ప్రభుత్వ నిధులతో వారే నిర్వహించారని, అయితే అన్ని వర్గాలకు కళ్యాణ మండపం ఇవ్వాలన్న డిమాండ్ తో అందరికీ ఇవ్వాలని తీర్మానిస్తే, ఇప్పుడు ప్రభుత్వం మారిన తర్వాత సమస్య మళ్ళీ మొదటికి వచ్చిందని బాధితులు ఆరోపించారు. పైగా ఎస్సీల పెళ్లి అయిందన్న ఉద్దేశ్యంతో ఇటీవల గోమూత్రంతో శుద్ధిచేసి మరీ ఆక్రమించుకోవడంలో ఆంతర్యమేమిటని వారు ప్రశించారు.


# చట్టం చెప్పేది ఒకటి... ఉత్తర్వులు చెప్పేది మరొకటి ...!?

**▸ పొంతన లేకుండా పాటించమంటే ఎలా...? ▸ చేసిన అభివృద్ధికి బిల్లులు రావడం లేదు ▸ ఆర్థిక సంఘం నిధులూ విడుదల కావడంలేదు ▸ సర్పంచుల్ని కాదని సింగిల్ విండో అనుమతులు ▸ రాజకీయ నేతలతో పింఛన్ల పంపిణీ ▸ జాతీయ పతాకాన్నైనా ఎగురవేయ నిస్తారా ▸ సర్పంచుల పరువు తీసేస్తున్న సర్కారు ▸ సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణలో లొల్లి ▸ మండిపడ్డ పంచాయతీ సర్పంచులు**

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :భారత రాజ్యాంగం 73 వ సవరణకు అనుగుణంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 1994 లో చేసిన నూతన పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం పంచాయతీల్లో ప్రతీ మూడు నెలలకు ఒక మారు పాలకవర్గం సమావేశాన్ని విధిగా ఏర్పాటు చేయాలని చట్టం చెబుతోంటే దానికి విరుద్ధంగా ప్రతీ నెలా పాలకవర్గం సమావేశాలను విధిగా నిర్వహించాలని జీవోఎంఎస్. నెం. 227 చెబుతోందని, చట్టం చెప్పేది ఒకటి ఐతే ప్రభుత్వ ఉత్తర్వులు చెప్పేది మరొకటని అన్నవరం సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా విరుచుకు పడ్డారు. ఇలా స్పష్టత లేకుండా ఒకదానికి మరొకటి విరుద్ధంగా చెపుతూ ఉంటే ఈ రెండింటిలో దేనిని ప్రాధాన్యతగా తీసుకుని పంచాయతీలు అమలు చేయాలో వివరణ ఇవ్వాలని సర్పంచ్ కుమార్ రాజా పట్టుబట్టారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం మండల కేంద్రం శంఖవరంలోని మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సర్పంచులు, కార్యదర్శులకు మూడు రోజుల పాటు నిర్వహించే తాజా శిక్షణను సోమవారం ఉదయం ప్రారంభించారు. మండలాధీశుడు పర్వత రాజబాబు ముఖ్య అతిథిగా ఎంపీడీవో ఎం.విజయ్ కుమార్ అధ్యక్షతన ప్రారంభమైన తొలి రోజు శిక్షణలో తొలుత భారత జాతిపిత మహాత్మా గాంధీజీ, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ భీమారావ్ రామ్ జీ చిత్రపటాలను పూల మాలలతో అలంకరించి సభికులు అందరూ ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఉదయం కాలపు విభాగం శిక్షణ ప్రారంభం అయ్యింది. శిక్షకులు, అన్నవరం పంచాయతీ కార్యదర్శి, శంఖవరం మండలం ఈవోపీఆర్డీ జయంతి వెంకట శివరామకృష్ణ ఆయా శిక్షణాంశాలను సభలో వివరిస్తుండగా అన్నవరం సర్పంచ్, శంఖవరం మాజీ ఎంపీపీ, ఆంధ్రప్రదేశ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి




శెట్టిబత్తుల కుమార్ రాజా తన ధర్మ సందేహాన్ని వ్యక్తం చేశారు. అయితే రామకృష్ణ బదులిస్తూ దేనికదే విడివిడిగా పాటించాలని వివరణ ఇచ్చారు. మూడు నెలలకు ఒక సారి పాలక వర్గం సమావేశం అంటే ఏదో చేస్తున్నారని ప్రజలు అనుకుంటున్నారని, అలా ఆ సమావేశాలను నిర్వహిస్తూనే నెల వారీ పాలకవర్గం సమావేశాలను నిర్వహిస్తూ, ఆయా విషయాలను ప్రజల్లోకి పారదర్శకంగా తీసుకు వెళితే పంచాయితీ చేసేది ప్రజలకు తెలుస్తుందని, తద్వారా ప్రతీ నెలా పంచాయితీ ప్రజలకు ఏదో మంచి పని చేస్తుందనే సదభిప్రాయం వారిలో ఉంటుందని, పంచాయతీ పాలనను నెలవారీ ప్రజల ముందుకు తీసుకుని వెళ్ళడమే ప్రభుత్వం ఉత్తర్వుల ముఖ్య ఉద్దేశ్యమని రామకృష్ణ వివరించారు. పంచాయతీ చేసే జిపిడిపి (గ్రామ పంచాయతీ డెవలప్ మెంట్ ప్లాన్) అభివృద్ధి పనులను పారదర్శకంగా చేయమని ప్రతీ శిక్షణలో చెబుతున్నారని, అయితే 2019 సంవత్సరం నుంచి తాము ఇదే మాదిరిగా చేస్తున్నామనీ, చేసిన వాటికి బిల్లులు రావడం లేదు. సరికదా ఆర్థిక సంఘం నిధులు కూడా విడుదల కావడంలేదు. సింగిల్ విండో విధానంలో పరిశ్రమలకు, ఇతరత్రా అభివృద్ధి పనులకు ప్రభుత్వమే అనుమతులు ఇచ్చేస్తోంది. దాని ద్వారా పన్నులు ఆదాయం ప్రభుత్వానికి తప్ప పంచాయతీలకు రావడంలేదు. ఇంకెలా జిపిడిపి ప్రణాళిక అమలు చేయాలని కుమార్ రాజా ప్రశ్నించారు. దీనికి గౌరంపేట సర్పంచ్ రామిశెట్టి ఏసుబాబు మద్దతు పలుకుతూ సర్పంచులకు తెలియకుండానే సింగిల్ విండో అనుమతులు ఇచ్చేస్తే ... ఇక సర్పంచులు ఎందుకూ... మమ్మల్ని వె..లను చేయడానికా అంటూ గొంతెత్తారు. దీనికి శిక్షకుల నుంచి సర్పంచులకు ఆశించని సమాధానం రాలేదు. పరిశ్రమలు తదితరాలకు పంచాయతీలు తీర్మానించి అనుమతించకుంటే మాత్రం సింగిల్ విండో విధానంలో జిల్లా కలెక్టర్ అనుమతి ఇస్తారని ఈవోపీఆర్డీ వివరణ ఇచ్చారు. గత 2019 రాష్ట్ర ప్రభుత్వంలో అధికారం చేపట్టిన సర్పంచులను కాదని, 2024 కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక అధికార తెలుగు దేశం పార్టీ నాయకులతోనే పింఛన్లను పంపిణీ చేసి ప్రోటోకాల్ ను ఉల్లంఘిస్తున్నారని, దీన్ని సరిదిద్దాలని అన్నవరం సర్పంచ్ కుమార్ రాజా కోరారు. అందువల్లనే ఇటీవల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల ఎన్నికల పోటీలో నుంచి కూడా వైయస్సార్ పార్టీ నుంచి తప్పు కున్నామని, అసలు ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజునైనా జాతీయ పతాకాలను మా సర్పంచులతో ఆవిష్కరింప చేస్తారా ... చేయరా అని రామిశెట్టి ఏసుబాబు ప్రశ్నించారు. ప్రస్తుతం వరకూ అమలులో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సర్పంచులే జాతీయ పతాకాలను ఎగుర వేయాలని, ఈ లోపున ప్రభుత్వ ఉత్తర్వులు ఏమైనా మారతాయోమో చూడాలని ఈవోపీఆర్డీ రామకృష్ణ వివరణ ఇచ్చారు. కత్తిపూడి గ్రేడ్ 1 కార్యదర్శి వాడ్రేవు చక్రవర్తి, అన్నవరం సచివాలయం 2 కార్యదర్శి వెదురుపాక సత్యనారాయ వేర్వేరుగా గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలు 2024-2025 సంబంధించి ప్రణాళికా బద్ధమైన కార్యాచరణతోనే గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి చేపట్టాలని శిక్షకులు పలు శిక్షణాంశాలను సోదాహరణంగా వివరించారు. అయితే ఈ తొలి రోజు శిక్షణలో శంఖవరం కార్యదర్శి చెన్నమశెట్టి శ్రీరామచంద్రమూర్తి, వజ్రకూటం సర్పంచ్ సకురు గుర్రాజు, సీతయ్యమ్మపేట, శంఖవరం, గొంధికొత్తపల్లి, అచ్చింపేట, పెదమల్లాపురం, వేళంగి పంచాయతీల మహిళా సర్పంచులు ఉదయం పూట శిక్షణలో కనిపించలేదు



## ఢిల్లీలో జరిగే స్వాతంత్ర వేడుకలకు ఎంపిక కావడం హర్షణీయం ఎంపీపీ జ్యోత్స్న




సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న విలేకరులతో మాట్లాడుతూ పంద్రాగస్టు సందర్భంగా ఢిల్లీలో జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రవ్యాప్తంగా ఐదు ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే ప్రత్యేక ఆహ్వానం తెలియజేయగా తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామం హై స్కూల్ నుండి ప్రధానోపాధ్యాయురాలు ఎం శ్యామల, పదవ తరగతి విద్యార్థి హేమవర్ధిని ఎంపిక కావడంపై ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నానని ఎంపీపీ అన్నారు. దేశం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న దేశ ఆర్మీ జవాన్లకు ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఎంపీపీ జ్యోత్స్న విలేకరులకు తెలిపారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ...

**గారపాటి అశోక్ పుట్టినరోజు వేడుకలు....**



మండపేట రూలర్ న్యూస్:- మండపేట మండలం మెర్ని పాడు వైసిపి నాయకులు గార పాటి అశోక్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు అభిమానులు ఆధ్వర్యంలో సోమవారం ఘనం గా నిర్వహించారు. ఈ సంద´ర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మెర్ని పాడు సర్పంచ్ గారపాటి సౌజన్య అశోక్ నేతృత్వం లో పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెర్నిపాడు ఎంపీపీ స్కూల్ లో విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు,పెన్సిల్ పంపిణీ చేశారు . రెండు చోట్ల మధ్యాహ్నం భోజనం యూత్ సభ్యులు ఏర్పాటు చేశారు. ధవళేశ్వరం పలుకు ఆశ్రమం లో చిన్నారుల సమక్షం లో వేడుకలు నిర్వహించారు. గ్రామం లో యూత్ సభ్యులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.

# 40 మంది విద్యార్థినీ విద్యార్థులు బహుమతులు స్వంతం

**కోనసీమ బాలోత్సవ్ లో విజేతలుగా నిలిచిన ప్రియదర్శినీ బాలవిహార్ చిన్నారులు**




కొత్తపేట ఆగస్ట్ 12. విశ్వం వాయిస్ న్యూస్.మనం ట్రస్ట్,జితేంద్ర సేవాసంస్థలు సంయుక్తంగా డా?బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట బాలుర పాఠశాలలో 10,11 తేదీలలో వివిధ స్థాయిలలో 32 అంశాలలో 3 విభాగాలలో నిర్వహించిన కోనసీమ బాలోత్సవం మొదటి పిల్లల పండుగలో ప్రియదర్శినీ బాలవిహార్ నుండి 26 విభాగాలకు 125మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు.వీరిలో 40 మంది విద్యార్థినీ విద్యార్థులు 3 ప్రథమ,3 ద్వితీయ,4 తృతీయ స్థానాలలో నిలచి పది బహుమతులు స్వంతం చేసుకున్నారు.నిర్వాహకులు, ముఖ్య అతిథులు వీరికి జ్ఞాపికలు,పతకాలు,ప్రశంసా పత్రాలు అందచేసారు. మిగిలిన 85 మందికి నిర్వాహకులు పార్టిసిపెంట్ సర్టిఫికేట్స్ ఇచ్చారు.సబ్ జూనియర్స్ విభాగంలో చిత్రలేఖనం అంశంలో ఎస్ హంసిక ప్రథమ స్థానంలో నిలిచింది.జూనియర్స్ విభాగంలో మ్యాప్ పాయింటింగ్ అంశంలో కెవై అనురాగ్ తృతీయ స్థానంలో నిలిచాడు.అదే విభాగంలో దేశభక్తి బృంద గీతాలపన అంశంలో వివిన్వి సూర్యశ్రీ, ఎస్ ఎస్ ఎస్ లక్ష్మి, పి ఎన్ వైష్ణవి,వి సత్యశ్రీ, పి హరిణిదేవి,ఎస్ కె సౌమ్య, పివిన్నెస్ పల్లవి,వై శ్రీదేవి తృతీయ స్థానంలో నిలిచారు.అదే విభాగంలో జానపదం బృంద గీతాలాపన అంశంలో పి జిగర్, డిడి కార్తికేయ, వై ఆర్ సతీష్, సిహెచ్ విమల్, సిహెచ్ వివిఎస్కె ప్రియ,ఎవిఎస్ దీక్షిత,డివిఎస్సెస్ లక్ష్మి, సిహెచ్ ఎసెస్పి సహస్ర, ఎఎవిసెస్ హాసిని, సిహెచ్ పి విహారిక ద్వితీయ స్థానంలో నిలిచారు.సీనియర్స్ విభాగంలో కథా విశ్లేషణ అంశంలో ఎస్ ప్రణీత ప్రథమ స్థానంలో నిలిచింది.అదే విభాగంలో వార్తా రచన అంశంలో బి అమృత వర్షిణి ద్వితీయ స్థానంలో నిలిచింది.అదే విభాగంలో మట్టితో బొమ్మలు అంశంలో సిహెచ్చార్ సతీష్ నాయుడు ద్వితీయ స్థానంలో నిలిచాడు. అదే విభాగంలో కథా రచన అంశంలో బి శ్రావణి భవాని తృతీయ స్థానంలో నిలిచింది. అదే విభాగంలో జానపదం బృంద గీతాలాపనలో కె మహిత, సిహెచ్ ఎల్ సౌజన్య, ఎస్ ప్రణీత, కెవిఎల్ చంద్రిక, ఎస్ ఆర్ అలేఖ్య, పి కావ్య, డిఎస్ అనూష, బి అమృత వర్షిణి, డిఎస్ అలేఖ్య ప్రథమ స్థానంలో నిలిచారు. అదే విభాగంలో లఘు నాటిక అంశంలో ఎన్ అభిర్వి, ఎం ఆదిత్య కృష్ణ, కెవివిఎస్ శేఖర్, జె ప్రణీత, జి యామిని, ఆర్వి దుర్గ, బి ప్రదీప్ చందు తృతీయ స్థానంలో నిలిచారు.పోటీలలో పాల్గొన్న అందరినీ ముఖ్యఅతిథి శాసనసభ్యులు బండారు సత్యానందరావు,సర్పంచి బూసి జయలక్ష్మి,ప్రముఖ అంతర్జాతీయ శిల్పి డి రాజకుమార్ వడయార్, మండల విద్యాశాఖాధికారి మట్టపర్తి హరిప్రసాద్, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, మండల వినియోగదారుల సంఘం అధ్యక్షులు సత్తిరాజు ఆదిత్య కిరణ్, బాలోత్సవ్ నిర్వాహకులు జితేంద్ర సేవా ఫౌండేషన్ చైర్మన్ మట్టపర్తి జితేంద్ర కుమార్, అధ్యక్షులు కాశీ విశ్వనాథం, మనం ట్రస్ట్ ఇన్ చార్జ్ ఎండూరి పవన్, చైర్మన్ కె వీరబాబు తదితరులు అభినందించారు.ప్రియదర్శినీ బాలవిహార్ కరస్పాండెంట్ అద్దంకి బుద్ధచంద్రదేవ్, అకడమిక్ డైరెక్టర్ అద్దంకి సాహిత్య పోటీలలో పాల్గొన్న తమ విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.వారికి తర్ఫీదునిచ్చి,పోటీలకు హాజరు పరచిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఎవిస్సార్ మూర్తి,ఐ ఇందుభార్గవి,బి నానీ కుమారి,పి సత్యవేణి,ఎ ధనలక్ష్మి, కె అనూష,ఎన్ శ్రీలక్ష్మి, వి రమ్య, ఆయా ఎన్ లక్ష్మి లకు మరియు కోనసీమ బాలోత్సవ్ నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు ఈ సందర్భంగా అద్దంకి బుద్ధ చంద్రదేవ్ తెలిపారు

# రెల్లి కులాల సామాజిక సాధికారతకు కృషి చేస్తాం

**- నామినేటెడ్ పదవులలో రెల్లీలకు ప్రాధాన్యత కల్పిస్తాం**

**- రెల్లి కులాల సంక్షేమ సంఘం నగర కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:నామినేటెడ్ పదవులలో రెల్లి కులాలకు ప్రాధాన్యత కల్పిస్తామని రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. శనివారం రాత్రి రాజమండ్రి తాడితోటలోని రెల్లి పేటలో రెల్లి కుల సంక్షేమ సంఘం నగర కమిటీ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెల్లి కుల సంక్షేమ సంఘం నూతన నగర కమిటీ వారికి శుభాకాంక్షలు తెలిపారు. రెల్లి కులాలకు టిడిపి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. రెల్లి కులాల విశిష్టత వారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఉద్యోగ, ఉపాధి, రాజకీయంగా అవకాశాలు కల్పించినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. ఎన్డీఏ కూటమి టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కూర్చుని జనాభా దామాషా ప్రకారం రెల్లిలకు రావలసిన వాటా ప్రకారం నామినేట్ పదవులలో అవకాశాలు కల్పించి సామాజిక సాధికారతకు కృషి చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం ఎస్సీ ఎస్టీల పై దాడులు హత్యలు చేసిందని అన్నారు. డాక్టర్ సుధాకర్ ను మాస్క్ అడిగినందుకు దారుణంగా హింసించి హత్య చేశారని వివరించారు. ఆగస్టు 15న రాష్ట్ర వ్యాప్తంగా 100 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఫేజ్ 1 లో భాగంగా రాజమండ్రి లో 2 అన్నా క్యాంటీన్ లు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రెల్లి కుల సంక్షేమ సంఘం నాయకులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రెల్లి కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలాపు వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు యర్రంశెట్టి రాజకుమార్, నగర గౌరవ అధ్యక్షులు బంగారు సత్యం అప్పారావు, నగర గౌరవ సలహాదారు ముత్యాల మురళీకృష్ణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బంగారు తాతారావు, వడ్డాది సింహాచలం, నగర అధ్యక్షులు ముత్యాల సింహాచలం ( పెదబాబు) , నగర ప్రధాన కార్యదర్శి బంగారు నాగేశ్వరరావు, నగర ఉపాధ్యక్షులు నీలాపు సత్యనారాయణ, ముత్యాలనంద కిషోర్,సోమదుల యేసు, కిలారి నాగేంద్ర, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్నూరి శివశంకర్, కారింగి వీర్రాజు, సహాయ కార్యదర్శి ముత్యాల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## కుంగ్-ఫూ, కరాటే పోటీల్లో మండపేట విద్యార్థుల ప్రతిభ...

మండపేట టౌన్ న్యూస్:-జాతీయ స్థాయి కుంగ్-ఫూ, కరాటే పోటీల్లో మండపేట కుంగ్%-%ఫూ విద్యార్థులు తమ విశేష ప్రతిభను కనబరిచారు. విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియంలో సాయి సెల్ఫ్ డిఫెన్స్ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్స్ టీమ్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కుంగ్%-%ఫూ కరాటే ఓపెన్ చాంఫియన్ షిప్ పోటీల్లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి వందలాది మంది మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు హాజయ్యారు. ఇందులో భాగంగా మండపేట నుంచి న్యూ డ్రాగన్ చైనీస్ కుంగ్-ఫూ గ్రాండ్ మాస్టర్ పిట్టా రాజబాబు వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని తమ సత్తా చాటారు. రాజబాబు తెలిపిన వివరాల మేరకు బ్రౌన్ స్పారింగ్ విభాగంలో దొర నవ్య మొదటి బహుమతి గెలుచుకుందని చెప్పారు. ఆరెంజ్ బెల్టుకు సంబంధించి గడి సర్విక్‌రామ్ మొదటి స్థానంలోను, ముక్కా యశ్వంత్ , గవర సిద్ధు ద్వితీయ స్థానాల్లో బహుమతులు గెలుచుకున్నారన్నారు. యెల్లో బెల్టు విభాగంలో రండి చక్రి మొదటి స్థానం, ఊడి ఈశ్వర్‌లు ద్వితీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారని రాజబాబు తెలిపారు

# రైతుల ఇబ్బందులు పట్టవా?

**తక్షణమే బకాయిలు చెల్లించాలని... కామన డిమాండ్...**

మండపేట టౌన్ న్యూస్:- రాష్ట్రం లో రైతులు ఇబ్బందులు ఈ ప్రభుత్వానికి పట్టడం లేదని అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కా మన ప్రభాకరరావు ధ్వజమెత్తారు.మండపేట లో ఆదివారం మీడియా తో ఆయన మాట్లాడుతూ గత 5 నెలల కిందట ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లోని రైతులు వద్ద కోనుగోలు చేసిన ధాన్యం బస్తాలుకు సొమ్ములు నేటివరకు చెల్లించలేదని ఆరోపించారు. దీనీ వల్ల రైతులు, కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడతున్నారని అవేదన వ్యక్తం చేశారు.కౌలు రైతులు అనేక చోట్ల బంగారం తాకట్టు పెట్టీ వడ్డీ వ్యాపారులు దగ్గర అధిక వడ్డీ లకు అప్పులు చేసి అమ్మిన ధాన్యం సొమ్ములు కోసం ఎదురు చూస్తున్నారనీ పేర్కొన్నారు. రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం వచ్చి రెండు నెలలు అవుతోందన్నారు. ఇప్పటివరకు రైతుకు చెల్లించవలసిన సొమ్ములు ఇవ్వకపోవడంతో అనేక కష్టాలు పడుతున్నట్లు వివరించారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకొనే కూటమి ప్రభుత్వం ఎందుకు రైతుకు డబ్బులు చెల్లించడంలేదని ప్రశ్నించారు. ఒక ప్రక్క రైతులు మెదటి పంటకు నారుమడులు వేసుకునీ నాట్లు నాటగా భారీ వర్షాలు కురిసి నాట్లు దెబ్బతిన్న కూడా ప్రభుత్వం ఏవిధమైన సహాయం చేయకపోగా, అమ్మిన ధాన్యం కు సొమ్ములు నేటివరకు చెల్లించక పోవడం దురదృష్టమని పేర్కొన్నారు . కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిపోయినట్లు ఉందనీ కామన విమర్శించారు. తక్షణం రైతులు కు చెల్లించవలసిన సొమ్ములు వెంటనే వడ్డీతో సహా చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ పరం గా డిమాండ్ చేశారు. అలాగే నాట్లు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం తక్షణం



నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు సమయం లో ఎన్నికల కోడ్ అమలు లో ఉన్నదని చెప్పి అప్పుడు రైతుకు సొమ్ములు చెల్లించలేదని పేర్కొన్నారు. ఇంకా ఎన్నికలు కోడ్ తొలగించ లేదా అంటూ ఎద్దేవా చేశారు.తక్షణమే డబ్బులు చెల్లించమని డిమాండ్ చేశారు

# రాజమండ్రిలో జెసి మాల్ నూతన బ్రాంచ్ సినీనటి శ్రీలీల చేతుల మీదుగా ప్రారంభం

**- రాజీలేని నాణ్యతతో,అందరి అభిరుచులకు తగ్గట్టుగా జే సీ మాల్ ఉంటుంది**

**- ప్రతీ ఒక్కరూ మెచ్చే విధంగా ఎంతో వీలైన రేట్లతో మీ ముందుకు వచ్చాం**



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:స్థానిక ఏ.వి అప్పారావురోడ్డులో అంగరంగ వైభవంగా,జబర్దస్త్ ప్రత్యేక కార్యక్రమంతో,వేలాది కస్టమర్ ల సందోహంలో,వస్త్రప్రపంచంలో తలమానికంగా అలారారుతున్న జె సి మాల్ ఫాషన్ షోరూంను,ప్రముఖ వర్ధమాన సినీ తార శ్రీలీల, రాష్ట్ర సాంస్కృతిక,పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. మంత్రి దుర్గేష్, మాజీ ఎమ్మెల్సి ఆదిరెడ్డి అప్పారావు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ,ఇంతటి పెద్ద షాపింగ్ మాల్ ను రాజమహేంద్రవరం లో ఆరంభించినందుకు, జెసి యాజమాన్యాన్ని అభినందించారుజెసి మాల్ సంస్థ చైర్మన్ మాట్లాడుతూ జె సి మాల్ సంస్థ తెలంగాణాలో పలు మాల్ లు ప్రారంభించడం జరిగిందని, అవన్నీ కస్టమర్ల అభిమానాన్ని, ఆదరణని చూరగొన్నాయని, ఆంధ్ర ప్రదేశ్ లో మొట్ట మొదటి సారిగా రాజమహేంద్రవరంలో ప్రారంభించామని,రాజీలేని నాణ్యత తో, అందరి అభిరుచులకు తగ్గట్టుగా,ప్రతీ ఒక్కరూ మెచ్చే విధంగా ఎంతో వీలైన రేట్లతో మీ ముందుకు వచ్చామని, రాజమండ్రి నగర, పరిసర గ్రామ ప్రజలందరూ జేసి మాల్ ను సందర్శించి మేము మరిన్ని మాల్ లను ప్రారంభించేలా మా అభివృద్ధిని కాంక్షించాలని కోరారు.వర్ధమాన సినీ తార శ్రీలీల మాట్లాడుతూ జె.సి మాల్ ఫ్యాషన్ షోరూంలకు తెలంగాణాలో వెళ్లడం జరిగింది. ముచ్చటైన కలర్స్, మహిళలు మెచ్చే డిజైన్ లు, అందరికీ అందుబాటులో ఉండే ధరలతో, తెలంగాణాలో మంచి స్పందన వచ్చిందని, కస్టమర్లందరూ అందరూ వచ్చి, కొనుగోలు చేసి, యాజమాన్యం మరిన్ని బ్రాంచిలు ప్రారంభించేలా ఆదరించాలని కోరారు



# పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు

ఎమ్మెల్యే వేగుళ్ళ ...



మండపేట న్యూస్:- పారిశుధ్య నిర్వహణ లో అలసత్వం వహిస్తే సహించేది లేదని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జో గేశ్వరరావు హెచ్చరించారు.మండపేట మండల పరిషత్ కార్యాలయం లో మూడు రోజులు పాటు నిర్వహించే కార్యదర్శుల, సర్పంచ్ ల శిక్షణ సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పంచాయితీ వ్యవస్థ బలోపేతం కు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయితీ ల అభివృద్ధి పై దృష్టి పెట్టారని చెప్పారు.ముఖ్య మంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ లు కొత్త పథకాలు రూపొందిస్తూ పంచాయితీ వ్యవస్థ ను బలోపేతం చేస్తున్నారని పేర్కొన్నారు. కాగా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ కు పెద్ద పీట వేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపి డి వో శ్రీదేవి, ఇఓ పి ఆర్డీ ఐదం రాజు, కార్యాలయ సిబ్బంది, సర్పంచ్ లు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేసిన పలివెల వీరబాబు



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం సింగవరం గ్రామం బాదం చెట్టు కాలనీకి చెందిన కొండేపూడి ప్రవీణ్ అనే వ్యక్తి నాటు సారాకు బానిసై అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సిపిఐ (ఎంల్ ) పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నాటు సారా అమ్మకాలు ఎక్కువై నాటు సారా తాగి అనేకమంది మృతి చెందుతున్నారని అంతేకాక పేదరికంలో వున్న అనేక కుటుంబాలు నాటు సారా మహమ్మారి వలన మృతి చెందుతున్నారని అన్నారు. ఇప్పటికైనా పోలీసులు ఎక్సేంజ్ అధికారులు ఎస్ఇవి అధికారులు నాటు సారా విక్రయాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు

## సీతానగరం మండలంలో పలు శుభకార్యాలలో జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:సీతానగరం మండలం ముగ్గళ్ల గ్రామంలో కుర్రా శ్రవణ్ కుమార్, లావణ్య దంపతుల ఆహ్వానం మేరకు మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని చి. ఖియన్షి ని ఆశీర్వదించారు. అనంతపురం చిన్నకొండెపూడి గ్రామంలో రాజు ఫంక్షన్ హాల్ నందు ఘనంగా జరిగిన వాడపల్లి వారి రజస్వల వేడుకలో పాల్గొని చి. షన్వి ని ఆశీర్వదించిన జనసేన రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పరామర్శ...

మండపేట టౌన్ న్యూస్:-మండపేట పట్టణం 26వ వార్డు కౌన్సిలర్ అమలదాసు లక్ష్మీ రుద్రమూర్తి అన్నయ్య కుమార్తె ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మృతి చెందారు.మండపేట 28 వ వార్డు కౌన్సిలర్ మొండి భవాని మావయ్య వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియపరిచారు. ఆయన వెంట జే సి ఎస్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, షేక్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ అలీఖాన్ బాబా, వార్డ్ కౌన్సిలర్లు నీలం దుర్గ, శెట్టి కళ్యాణి, ఎర్నన ప్రభావతి, మలసాని సీతా మహాలక్ష్మి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు కొప్పిరెడ్డి పద్మావతి, కనికెళ్ళ పల్లవి, వైస్సార్సీపీ నాయకులు శెట్టి నాగేశ్వరరావు, జెట్టి బాబురావు, సాధనాల శివభగవాన్, కానూరి వీరపండు, జోసఫ్, పేకేటి మాణిక్యం తదితరులు ఉన్నారు.

# కొత్తపేటకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ఘన స్వాగతం



కొత్తపేట ఆగస్ట్ 12. విశ్వం వాయిస్ న్యూస్.కోనసీమ జిల్లా పర్యటనలో భాగంగా కొత్తపేటకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ కు స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు కొత్తపేట కాపు కల్యాణమండపం వద్ద పుష్ప గుచ్ఛం అందించి సాదర స్వాగతం పలికార. మంత్రి వెంట మండపేట ఎమ్మెల్యే వేగుల జోగేశ్వరావు,గన్నవరం ఎమ్మెల్యే గిడ్డీ సత్యనారాయణ, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్,జనసేన పార్టీ ఇంచార్జి బండారు శ్రీనివాస్ ఉన్నారు ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్,బూసి జయలక్ష్మి భాస్కరరావు, ధరణాల రామకృష్ణ,కె వి సత్యనారాయణ రెడ్డి,గుత్తుల పట్టాభి,చిలువురి సతీష్ రాజు,చోడపనీడి ఉమా,బీర ఇస్సాక్,యాళ్లమెల్లి జగన్మోహన్,బండారు సూర్యనారాయణ, త్సమా బాబు, పప్పుల కొత్తయ్య, చింతం కృష్ణ, తమ్మన సాయి ప్రసాద్, గణిశెట్టి వీరేష్ బండారు వీరబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేను కలిసిన బడుల సంఘాల నేతలు

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరంలోని మండల ప్రజా పరిషత్తు ప్రాధమిక పాఠశాల టమెయిన్ఊ, అంబేద్కర్ నగర్ మండల ప్రజా పరిషత్తు ప్రాధమిక పాఠశాల, వైష్ణవం మాన్యం మండల ప్రజా పరిషత్తు ప్రాధమిక పాఠశాల, జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల, ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ నుండ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల పాలకవర్గాల నేతలు, సభ్యులు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్ నేతృత్వంలో మధ్యాహ్నం సమయంలో ప్రత్తిపాడులోని ఎమ్మెల్యే స్వగృహంలో ఆమెను కలిసారు. ఆమెకు ఎన్డిఏ కూటమి తరఫున నియోజకవర్గం వ్యాప్తంగా కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నికైన ఘనతను సురేష్ విశదీకరించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే సత్యప్రభ అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాఠశాలల్లో మెరుగైన విద్య, మౌళిక సౌకర్యాల కల్పన, అభివృద్ధికి కమిటీల సభ్యులు కృషి చేయాలని సూచించారు. పర్వత సురేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలుతగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల ఎన్నికలు జరుగగా ఆయా గ్రామాల పెద్దలు, కూటమి నాయకులు చేసిన కృషితోనూ, అలాగే కూటమి బలపరిచిన అభ్యర్ధులకు ప్రజలు కూడా మద్దతు పలకడంతో



అధిక శాతం ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు అన్నారు. పాఠశాల్లో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, పుస్తకాలు, దుస్తులు సక్రమంగా అందేందుకు, మధ్యాహ్న భోజన నిర్వహణ తీరు, పాఠశాల అభివృద్ధితో పాటు, విద్యార్థులను విద్యతో పాటు, క్రీడా పోటీల్లో కూడా ప్రోత్సాహం అందించేందుకు కమిటీల సభ్యులు కృషి చేయాలని పర్వత సురేష్ సూచించారు. అనంతరం కమిటీలు ఏకగ్రీం అయ్యేలా సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, కూటమి నేతలకు, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులకు పర్వత సురేష్ ధన్యవాదాలు తెలిపారు.

# బిజెపి నాయకుల ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం.




ఏలేశ్వరం, ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్. భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు నడ్డా ఆదేశాల ప్రకారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు,రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందరేశ్వరి పిలుపు మేరకు కాకినాడ జిల్లా బీజేపీ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ నాయకత్వంలో నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ శింగిలిదేవి సత్తిరాజు ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా మన్యం వీరుడు,ఆంగ్లేయులను గడగడలాడించి వారి ఎత్తులను చిత్తు చేసి మన్యంలో తెల్లదొరల పాలనను వ్యతిరేకించి,తెల్ల దొరలు ఈ దేశాన్ని వదిలి పోవాలని స్వాతంత్రోద్యమం నడిపించి అసువులు కోల్పోయిన అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూల మాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కిరిగెడ్డ గంగరాజు,ప్రత్తిపాడు బీజేపీ మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు కందా వీరాస్వామి,వూటా వీరబాబు,రామకుర్తి సూర్యనారాయణ,వూటా లక్ష్మీ భాస్కరరావు,ఏలేశ్వరం బీజేపీ మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు కూరాకుల రాజా,పతివాడ వెంకటేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి బంధం అనిల్ కుమార్ యాదవ్,బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు ధర్మరాజు,కోట నూకరాజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యార్థులకు పుస్తకాలు స్కూల్ బ్యాగులు పంపిణీ.



ఏలేశ్వరం: విశ్వం వాయిస్ న్యూస్. ఏలేశ్వరం మండలం పేరవరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) పిలుపునిచ్చారు.ఈ మేరకు ఆయన పాఠశాల విద్యార్థులకు బ్యాగు లు పుస్తకాలు తదితర కిట్లను విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు ఆదేశాల మేరకు మండలంలోని పేరవరం స్కూల్ నందు విద్యార్థులకు కిట్లు సోమవారం అందజేసారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు, కొత్తగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న విద్యా కమిటీ చైర్మన్ యడాగాల రవి, వైస్ చైర్మన్ తవిటికి బుల్లిరాజు, కర్రీ సూర్య ప్రకాష్,కర్రీ సుబ్బారావు,ఎక్స్ ఎంపీటీసీ దేగల సత్తిబాబు,వేమగిరి సత్యానందం,మోలుగు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న బాలుర వసతిగృహం రాజోలు



విశ్వం వాయిస్ న్యూస్ రాజోలు నియోజకవర్గం రాజోలు మండలం రాజోలు సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలుర వసతిగృహం నెంబర్ వన్ లో వసతి గృహం శిథిలావస్థలో ఉంది. విద్యార్థులు పడుకునే సమయంలో పెచ్చు పెచ్చు లాగా ఊడి మీద పడటం, అలానే వర్షం వచ్చినప్పుడు విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు,ప్రతి రూమ్ లో కూడా వర్షం విపరీతంగా కురుస్తుంది.అందువల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.తక్షణమే నూతన బిల్డింగ్ లో పిల్లల్ని ఉంచాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## వైసీపీకి"మార్గాని చంటిబాబు "రాజీనామా

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:బహుజన ఉద్యమల ద్వారా చైతన్య పరచడానికి పనిచేసిన మార్గాని చంటిబాబు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 15 సంవత్సరాలుగా సామాజిక ఉద్యమాల్లో పని చేసిన తాను 2018 లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వ్యక్తిగత కారణాల వలన రాజీనామా చేస్తున్నట్లు తెలియజేశారు. పార్టీలో చేరి మళ్ళీ రాజీనామా చేసే క్రమంలో తన శ్రేయోభిలాషులకు కాని, పార్టీవారికి కాని ఇబ్బంది కలిగిస్తే క్షమించాలని మార్గాని చంటిబాబు కోరారు. ఎప్పటి మాదిరి ఇకపై తాను చేసే సామాజిక ఉద్యమాలకు, సేవలకు అందరూ సహకరిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని పేర్కొన్నారు.

# బానిస మేధావులతో ఆంధ్రప్రదేశ భవిష్యత్ కు ప్రమాదం పొంచి వుంది.

**- అమరావతి నిర్మాణం సామాజిక విద్రోహ చర్య గా భావించాలి.- అమరావతి రాజధాని అంటే మరో హై టెక్ సిటీ మాదిరి దోపిడి అవుతుంది.- అన్ని జిల్లాల అభివృద్ధి కి మార్గం లేకుండా చంద్రబాబు కూటమి మరో చారిత్రిక ద్రోహం చేస్తుంది .- ఆంధ్ర ప్రజలు మనో బావలను అవమానించే దిశగా చంద్రబాబు అమరావతినే రాజధాని అంటున్నావు- మేడా శ్రీనివాస్, ఆవేదన,**

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ కు విశాల రాజధాని నిర్మాణం కావాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తెలిపారు .ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ పై అనేక కుట్రలు, కుతంత్రాలు జరుగుతున్నాయని,మన రాష్ట్రంలో మేధావులు కార్పొరేట్ శక్తులుకు, పెట్టందారులకు, వ్యాపార రాజకీయ పార్టిలకు బానిసలుగా జీవిస్తున్నారని , ఒకప్పుడు మేధావులు అంటే సమాజానికి , భావితరాలకు ఉపయోగపడేలా ఉండేవారని, నేడు అలాంటి మేధావులు పోయి మేతావులుగాను, చరిత్ర హీనులుగాను, కట్టు బానిసలుగాను బ్రతికేయటానికి అలవాటుగా జీవిస్తున్నారని ,అందుకు కారణాలు కూడా పాలకుల రాక్షసత్వాన్ని ఎదిరించ లేక భయభ్రాంతులకు గురి కావటమేనని ,ప్రజాస్వామ్యం ముసుగులో అ ప్రజాస్వామ్యం ప్రజలను శాసిస్తుందని , ఒకప్పుడు జాతీయ ప్రతిష్ఠాత్మక అవార్డులు మేధావులను ,సంఘ సంస్కర్తలను వరించేవని ,నేడు అందుకు భిన్నంగా అవినీతి పరులను ,పాలకులకు వత్తాసులు పలుకుతూ సామాజిక కాలుష్యానికి కారకులవుతున్న వారిని వరిస్తున్నాయని, ఒకప్పుడు దేహాన్ని నిండుగా కప్పుకున్న స్త్రీ మూర్తులు సమాజానికి ఆదర్శంగా నిలిచే వారని , నేడు చిన్న చిన్న చెడ్డీలు , కట్ బనియన్లు వేసుకుంటు రోడ్ల పైన , తెర పైన కనబడుతున్న వారిని మన పాలకులు సెలబ్రేటిలుగాను, గొప్ప వారిగాను కిర్తింప చేస్తున్నారని , కొన్ని కార్పొరేట్ మీడియాలు సైతం అర్ద నగ్నంగా ఉంటున్న వారికి , పీలికలు ధరించే వారికి ఒక పేజీ మొత్తం కేటాయిస్తున్నారని , అలాంటి వారికి అధిక ప్రాధాన్యత నిస్తు యువతి, యువకుల జీవితాలను సర్వ నాశనం కావటానికి అకురంగా నిలుస్తున్నారని, ఈ తరహా సామాజిక కాలుష్యాన్ని నేటి మేధావులు సమర్థిస్తు వేదికలపై ఉపన్యాసాలు గుప్పించటం , డిబేట్లలో వారి వారి అసాంఘిక సామర్థ్య ప్రతిభను చాటుకోవటం బాదాకరమని, ప్రస్తుత మేధావులు బ్యూరోక్రాట్స్ కు, పాలకులకు బుడత దాయాదులు మాదిరి పొగడ్తలు గుప్పిస్తు ప్రజలకు కీడు చేసే నివేదికల అమలుకు కారకులవుతున్నారని, నేటి ఆంధ్రప్రదేశ్ లో మేధావులుగా చలామణి అవుతున్న ఏ మేధావి అయినా సమాజానికి



ఉపయోగపడే విధంగా కృషి చేసారా ! అలా చెప్పకోగల దమ్మున్న మీడియా గాని , పాలకులు గాని నేడు ఉన్నారా ! అని ఆయన భహిరంగ సవాల్ చేసారు .సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ డి వి ఆర్ మూర్తి అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో అర్పిసి సెక్యూలర్స్ సర్వశ్రీ పెండ్యాల కామరాజు , సిమ్మా దుర్గారావు , దూడ్డే త్రినాద్ , వర్ధనపు శరత్ కుమార్ , దోషి నిషాంత్, కారుమూరి యుగంధర్, గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , బసా సోనియా , మాసా అప్పాయమ్మ , బత్తెన శివన్నారాయణ ,లంక వీర వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొనియున్నారు.

## కేరళ వయనాడ్ వరద బాధితులకు సిపిఎం విరాళాలు సేకరణ



-చాగల్లు (తూర్పు గోదావరి) : కేరళ "వయనాడ్ ప్రకృతి బీభత్సానికి గురైన వరద బాధితుల కోసం సిపిఎం శాఖ ఆధ్వర్యంలో రెండు రోజులుగా సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు ముగ్గురు శాఖ సభ్యులు ఒక జిల్లా కమిటీ సభ్యుడు కలిసి విరాళాలు 5,300 రూపాయలు సేకరించారు. ఈ విరాళాలు సిపిఎం పార్టీ జిల్లా పార్టీ కమిటీ వారికి అందజేస్తున్నట్లు తూర్పుగోదావరి జిల్లా రైతు సంఘం జిల్లా కన్వీనర్ గారపాటి వెంకట సుబ్బారావు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కేకే దుర్గారావు, రైతు సంఘం మండల నాయకులు కే బుద్ధుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు సుందర బాబు వారి ఆధ్వర్యంలో విరాళాలను సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు సహకరించారు.

సినీ వాయిస్ CINEMA

# తృప్తి కలిగించేలా త్రిప్తి ..!



టైం వచ్చేదాకా ప్రయత్నిస్తుంటే ఏదో ఒకరోజు మనం అనుకున్న ఛాన్స్.. మనం కోరుకునే క్రేజ్ మన సొంతం అవుతాయని కొందరిని చూస్తే అర్థమవుతుంది. రీసెంట్ గా సిల్వర్ స్క్రీన్ పై తన లక్కీ ఛార్మ్ తో మెరుపులు మెరుస్తున్న బ్యూటీ త్రిప్తి డిమ్రి కూడా ఈ లిస్ట్ లో చేరింది. 2017 లోనే సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చిన అమ్మడు ఈ ఏడేళ్లలో ఐదారు సినిమాలు చేసినా అంతగా క్రేజ్ తెచ్చుకోలేదు. కానీ లాస్ట్ ఇయర్ వచ్చిన యానిమల్ సినిమాతో అమ్మడి ఫేట్ మారిపోయింది. యానిమల్ హీరోయిన్ గా రష్మికకు ఈక్వల్ గా త్రిప్తి క్రేజ్ వచ్చిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఐతే యానిమల్ ముందు వరకు అమ్మడి 20, 25 లక్షల రెమ్యునరేషన్ మాత్రమే ఉండగా యానిమల్ కోసం 40 లక్షల దాకా రెమ్యునరేషన్ తీసుకుందని టాక్. ఐతే ఎప్పుడైతే యానిమల్ తో సూపర్ పాపులారిటీ తెచ్చుకుందో అప్పటితో అమ్మడి రేంజ్ మారిపోయింది. పారితోషికం విషయంలో కూడా టాప్ లేపేస్తుంది త్రిప్తి. ఈమధ్యనే బ్యాడ్ న్యూజ్ సినిమాలో నటించిన త్రిప్తి ఆ సినిమాకు దాదాపు డబుల్ రెమ్యునరేషన్ తీసుకుందని టాక్. అంటే దాదాపు 80 లక్షల దాకా అమ్మడు డిమాండ్ చేసిందట. అంతేకాదు రాబోతున్న సినిమాలు అమ్మడు 1 కోటి దాకా రెమ్యునరేషన్ తీసుకుంటుందని తెలుస్తుంది. ప్రస్తుతం త్రిప్తి వీడియో, భూ భూలియ 2, దఢక్ 2 సినిమాల్లో నటిస్తుంది. ఈ సినిమాల కోసం త్రిప్తి అడిగినంత రెమ్యునరేషన్ ఇచ్చి మరీ తీసుకున్నట్టు తెలుస్తుంది. ఇక అమ్మడు సినిమాలో ఉంటే గ్లామర్ షో గురించి డౌట్లు అక్కర్లేదు అనే రేంజ్ లో రెచ్చిపోతుంది. అందుకే త్రిప్తి కి తను కోరిక పారితోషికం ఇచ్చి ఆఫర్ ఇస్తున్నారు. యానిమల్ క్రేజ్ తో సౌత్ నుంచి ఆఫర్లు వచ్చినట్టు తెలుస్తుంది. ముఖ్యంగా టాలీవుడ్ నుంచి త్రిప్తి కి ఆఫర్లు వస్తున్నట్టు చెబుతున్నా ఇప్పటివరకు అమ్మడు ఏది కన్ఫర్మ్ చేయలేదు. యానిమల్ తో త్రిప్తి తలరాత మారినట్టు కనిపిస్తున్నా ఈ టైం లోనే అమ్మడు సరైన కథలు ఎంపిక చేసుకుంటే మంచి ఫాం కొనసాగించే ఛాన్స్ ఉంటుంది.

# ఫారిన్ బ్యూటీలా మురిపిస్తోన్న కృతిసనన్ !



భామల మధ్య పోటీని తట్టుకుని నిలబడాలంటే? ఎలివేషన్ పరంగా ఎంతో చేయాల్సి ఉంటుంది. గ్లామర్ వరల్డ్ లో అందాల భామల మధ్య పోటీ ఎలా ఉంటుందన్నది చెప్పాల్సిన పనిలేదు. ఎవరైనా నిత్య నూతనంగా కనిపించాల్సిందే. అందులోనూ తాము సంథింగ్ స్పెషల్ అనిపించాలి. నలుగురి దారిలో వెళ్లడం కాదు. నలుగురు మన దారిలో నడిచేలా చేసినప్పుడే సక్సెస్ అవుతాం. భామల మధ్య పోటీని తట్టుకుని నిలబడాలంటే? ఎలివేషన్ పరంగా ఎంతో చేయాల్సి ఉంటుంది. ఆ విషయంలో కృతిసనన్ ఏమాత్రం తగ్గదు. సక్సెస్ క్రేజ్ని తెలివిగా రెట్టింపు చేసు కుంటుంది. ఫ్యాషన్ వరల్డ్ లో తానో బ్రాండ్ అని ఇప్పటికే చాలా సందర్భాల్లో ప్రూవ్ చేసింది. డిఫరెంట్ డిజైనర్ కాస్ట్యూమ్స్ లో కృతికి పోటీ ఉంటుందా? అనిపించింది. తాజాగా అమ్మడు మరోసారి నెటి జనుల దృష్టిని ఆకర్షించే లుక్ తో వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా ఏకంగా విదేశీ మోడల్స్ నే తలపించింది. అమ్మడు కటౌట్ కి తగ్గ దుస్తులు ధరించి అచ్చంగా ఫారిన్ బ్యూటీ ఫీల్ తీసుకొచ్చింది. నడుం దగ్గర నుంచి కాళ్ల వరకూ ధరించిన పీస్..మ్యాచింగ్ టాప్ లో ధరించిన స్కిన్ టైట్ బ్లౌజ్ లో మోడ్రన్ బ్యూటీలా హైలైట్ అవుతుంది. ఇక అమ్మడి హెయిర్ స్టైల్ అయితే ఏకంగా రష్యన్ బ్యూటీనే తలపిస్తుంది. గోల్డ్ కలర్ సిల్కీ హెయిర్ స్టైల్ లో వావ్ అనిపిస్తుంది. బ్యాక్ గ్రౌండ్ ఎరుపు రంగు లొకేషన్ కృతిని మరింత ప్రకాశవంతంగా మలిచింది. కాళ్లకు హైహీల్స్ ధరించి..రెండు చేతులు చాచి వివిధ భంగిమల్లో కెమెరాకి ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ అవుతుంది. కృతిని ఇలాంటి ఫోజులో అభిమానులు ఇంతవరకూ చూడలేదు. దీంతో ఆ ఫోటో సంథింగ్ స్పెషల్ అంటూ కామెంట్లు పెడుతున్నారు.

# సూర్య అతి భయాంకర 'కంగువ'

కోలీవుడ్ స్టార్ సూర్య నటిస్తున్న లేటెస్ట్ మూవీ "కంగువ" ఫస్ట్ లుక్ తోనే ఆడియెన్స్ లో ఒక మంచి వైబ్ క్రియేట్ చేసింది. మరోసారి సూర్య ఏదో కొత్తగా ట్రై చేస్తున్నాడు అనేలా జనాల్లో ఆసక్తి పెరిగింది. బ్లాక్‌బస్టర్ చిత్రాల దర్శకుడు శివ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాను తమిళ సంస్కృతి గుండెల్లో నిలిపే విధంగా, ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులకు చేరవేయాలని దర్శకుడు శివ తన టీమ్‌తో కలసి రూపొందిస్తున్నారు. పునర్జన్మ నేపథ్యంతో సాగే ఈ చిత్రం సూర్య కెరీర్‌లోనే అత్యంత ఖరీదైన ప్రాజెక్ట్ గా నిలవనుంది. కంగువ చిత్రం అక్టోబర్ 10న ప్రపంచవ్యాప్తంగా 10కి పైగా భాషల్లో విడుదల కానుంది. ట్రైలర్ ప్రారంభం లో



ఎప్పుడో పూర్వ కాలంలో ఉన్న ఒక ద్వీపంకు చెందిన పలు గిరిజన తెగల బ్యాక్ డ్రాప్ ను హైలెట్ చేశారు. అంతుచిక్కని రహస్యంలో వారి మధ్య సాగుతున్న సంఘర్షణలను కథలో కీలకం కాబోతున్నట్లు తెలుస్తోంది. సూర్య మరియు బాబీ డియోల్ మధ్య డైరెక్ట్‌గా సాగే యుద్ధం మరో మెయిన్ హైలెట్.

క్రీడా వాయిస్

# భారత్‌కు ఆరు పతకాలు

## టాప్‌లో అమెరికా, 2వ స్థానంలో చైనా, క్యూబాకు 32వ స్థానం




14రోజుల పాటు సాగిన ఈ విశ్వక్రీడల్లో 206 దేశాలనుంచి 10.714 క్రీడాకారులు పాల్గొన్నారు. 32క్రీడాంశాలకు గాను 48ఈవెంట్స్ జరగ్గా.. మొత్తం 329 స్వర్ణ పతకాలను అందజేశారు. ఈ సారి 84 దేశాలు పతకాల పట్టికలో చోటు దక్కించుకున్నాయి. 117మంది అథ్లెట్లతో పారిస్‌లో అడుగిడిన భారత్.. కేవలం 6పతకాలకే పరిమితమైంది. గత ఒలింపిక్స్ కంటే ఒక పతకం తగ్గడంతో భారత్ 71స్థానానికే పరిమితమైంది. ఈసారి భారత్‌కు ఇకే ఒక్క రజత పతకం దక్కింది. ఆ ఒక్కటి నీరజ్ చోప్రా జావెలిన్ త్రో విభాగంలో సాధించాడు. 10మీ. ఎయిర్ రైఫిల్ మహిళల విభాగంలో మను భాకర్, 10మీ. ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ విభాగంలో మను, సరభ్‌జ్యోతి సింగ్ జోడీతోపాటు 50మీ. రైఫిల్–3 పొజిషన్‌లో స్వప్నిల్ కుశాలే, రెజ్లింగ్‌లో అమన్ సెహ్రావత్, పురుషుల హాకీజట్టు కాంస్య పతకాలను సాధించింది. ఈసారి షూటింగ్‌లో భారత్‌కు మూడు కాంస్య పతకాలు దక్కగా.. అథ్లెటిక్స్, రెజ్లింగ్, హాకీ విభాగాల్లో పతకాలు దక్కాయి. పారిస్ ఒలింపిక్స్‌లో అమెరికా చివరి క్షణంలో ఒక స్వర్ణ పతకం సాధించి పతకాల పట్టికలో మరోసారి అగ్రస్థానానికి ఎగబాకింది. అమెరికా 40స్వర్ణ, 44రజత, 42కాంస్యాలతో సహా మొత్తం 126 పతకాలతో అగ్రస్థానంలో నిలువగా.. చైనా 40స్వర్ణ, 27రజత, 24కాంస్యాలతో 91 పతకాలతో రెండోస్థానంలో నిలిచింది. ఆతిథ్య ఫ్రాన్స్ 16స్వర్ణ, 26రజత, 22కాంస్యాలతో 64 పతకాలతో 5వ స్థానంలో ఉండగా.. 3వ స్థానంలో జపాన్(45), 4వ స్థానంలో ఆస్ట్రేలియా(53) ఉన్నాయి.

# ముగిసిన పారిస్ ఒలింపిక్స్



రెండు వారాల పాటు ప్రపంచవ్యాపితంగా క్రీడాభిమానులను ఉర్రూతలూగించిన 33వ పారిస్ రెండు వారాల పాటు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో సాగిన పారిస్ ఒలింపిక్ క్రీడలు ఆదివారంతో ముగిశాయి. పారిస్‌కు బై బై.., లాస్ ఏంజెల్స్‌కు వెల్‌కమ్ అంటూ క్రీడాకారులు సెలవు తీసుకున్నారు. ఫ్రెంచ్ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టి పడేలా సాగిన ముగింపు వేడుకలు ఔరా అనిపించాయి. రెండు వారాల క్రితం ప్రధాన స్టేడియం వెలుపల జరిగిన ప్రారంభోత్సవ వేడుకలు ఒక ఎత్తు అయితే, ముగింపు వేడుకలు మరో ఎత్తు. ముగింపు సంబరాల్లో కళ్లు మిరుమిట్లు గొలిపే లేజర్ కాంతులతో బాటు సంప్రదాయ బద్ధమైన నృత్యాలు, రకరకాల కళా రూపాలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. ముగింపు సందర్భంగా జరిగిన క్రీడాకారుల మార్చ్‌పాస్ట్‌లో భారత త్రివర్ణ పతాకాన్ని హాకీ గోల్ కీపర్ శ్రీజేష్, యువ షూటర్ మను భాకర్ చేబూని ముందు నడవగా, మిగతా క్రీడాకారులు వారిని అనుసరించార. పారిస్ ఒలింపిక్స్ ముగింపును పురస్కరించుకుని ఒలింపిక్ పతాకాన్ని అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం(ఐఓసి) అధ్యక్షులు థామస్ బాచ్ తదుపరి ఒలింపిక్స్‌కు ఆతిథ్యమిచ్చే లాస్ ఏంజెల్స్ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హాలివుడ్ నటుడు , నిర్మాత టామ్ క్రూజ్ తదితరులు పాల్గన్నారు. చివరిలో అథ్లెట్ల పరేడ్ జరిగింది. జులై 26న సీన్ నదిలో ప్రారంభమైన విశ్వక్రీడలు ఆగస్టు 11 రాత్రి జరిగిన ముగింపు ఉత్సవాలతో పూర్తయ్యాయి. 14రోజుల పాటు సాగిన ఈ విశ్వక్రీడల్లో 206 దేశాలనుంచి 10.714 క్రీడాకారులు పాల్గన్నారు. 32క్రీడాంశాలకు గాను 48ఈవెంట్స్ జరగ్గా.. మొత్తం 329 స్వర్ణ పతకాలను అందజేశారు. ఈ సారి 84 దేశాలు పతకాల పట్టికలో చోటు దక్కించుకున్నాయి. 117మంది అథ్లెట్లతో పారిస్‌లో అడుగిడిన భారత్.. కేవలం 6పతకాలకే పరిమితమైంది. గత ఒలింపిక్స్ కంటే ఒక పతకం తగ్గడంతో భారత్ 71స్థానానికే పరిమితమైంది. ఈసారి భారత్‌కు ఇకే ఒక్క రజత పతకం దక్కింది. ఆ ఒక్కటి నీరజ్ చోప్రా జావెలిన్ త్రో విభాగంలో సాధించాడు.

# అమన్‌కు సాధ్యమైంది.. వినేశ్‌కు సాధ్యం కాలేదు



33వ ఒలింపిక్స్ రెజ్లింగ్(కుస్తీ) విభాగంలో భారత్‌కు ఈసారి ఒకే ఒక్క పతకం లభించింది. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో రెండు పతకాలు దక్కితే.. ఈసారి ఒక పతకం గలిపి రెండో పతకం తృటిలో చేజారింది. వినేశ్ ఫోగాట్‌కు దక్కాల్సిన ఆ పతకాన్ని లాగేసుకోవడం రాజకీయ దుమారాన్ని రేపింది. ఎందుకంటే పురుషుల కేటగిరీలో అమన్ సెహ్రావత్ పోటీపడిన 57కిలోల విభాగంలో అతడు రాత్రికి రాత్రి 4.5కిలోలు బరువు తగ్గింపు సాధ్యమైతే.. వినేశ్ ఫోగాట్ పెరిగిన 2.9కిలోల బరువును ఎందుకు తగ్గించలేక పోయారనేది సర్వత్రా వినబడుతోన్న విమర్శ.

రాజకీయ కోణం దాగి వుందా..? : 50కిలోల కేటగిరీలో ఫైనల్‌కు చేరిన ఫోగాట్‌పై ఏదైనా కుట్ర జరిగిందా అనే కోణంలోనూ చూడాల్సి ఉంది. ఆమెతో పాటు వచ్చిన భారత అధికారులు ఈ విధ్వంసానికి ఏమైనా పాల్పడ్డారా..? అనేది ఊహించాల్సి ఉంది. సెమీఫైనల్ విజయం తర్వాత ఫోగాట్ ఎలా అధిక బరువు పెరిగింది? అనే కోణంలోనూ చూడాల్సి ఉంది. సెమీస్ మ్యాచ్ పూర్తయ్యాక ఆమె 52.7 కేజీలకు బరువు పెరిగిందని అధికారులు వివరణ ఇచ్చారు.. ఆమెను ఆ రాత్రికి రాత్రి 2.7 కేజీల బరువును తగ్గించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. అలాగే ఒలంపిక్స్ అధికారులను ఫోగాట్ విషయంపై న్యాయబద్ధంగా పోరాడడంలోనూ పూర్తిగా విఫలమయ్యారు. దీనిలో రాజకీయ కోణం ఏదైనా దాగి ఉందా అనేది మరో అంశం. తొలుత వినేశ్‌పై ఒలింపిక్స్ ముగిసేలోపు తీర్పు వెలువరిస్తామని ప్రకటించిన 'ఆర్బిట్రేషన్ ఆఫ్ కోర్టు' తమ నిర్ణయానికి ఒలింపిక్స్ ముగిసిన రెండ్రోజుల తర్వాత వెల్లడిస్తామని ప్రకటించింది. మరోవైపు సాధించిన విజయానికి భారత పార్లమెంటులోని ప్రతిపక్ష సభ్యులు ఆ రోజు కార్యకలాపాలను బహిష్కరించి వినేశ్‌కు గట్టిగా మద్దతు పలికారు.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైం వాయిస్
- హెల్త్ వాయిస్
- కిసాన్ వాయిస్
- విద్యా వాయిస్
- సక్సెస్ వాయిస్
- వనిత వాయిస్
- కిడ్స్ వాయిస్
- తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com